ANDHRA BHOOMI
SECUNDERABAD
Phone No. 74663

ఉద్యమం ★★

Regd: A-394

ఆంధ్రభూమి

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు

ఆంధ్రభూమి చందా రేట్లు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు. 28-00	రు. 23-00
అర్ధ సంవత్సరానికి	రు. 15-00	రు. 12-00
మూడు నెలలకు	రు. 8-00	రు. 6-25
నెలకు	రు 2-85	రు 2-25

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

క్లాసిఫైడ్	99 అం॥ వరకు	
కంటాక్టు	కాలం అం. 15	4-00
	(100 అం. 12 నెలలు	3-00
కంపెనీలు, టెండర్లు, కోర్టు నోటీసులు		6-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు		4-00

సంపుటి: 1 సంచిక: 294 :: సికిందరాబాద్, 27-7-1961 గురువారం :: 4 పేజీలు: 7 నయాపైసలు

ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థుల సమ్మె సమస్య

విద్యార్థులకు-అధికారులకు రాజీ కుదిరినట్లు శాసనసభలో ముఖ్యమంత్రి ప్రకటన

వాయిదా తీర్మానాలత్రోసివేత

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, జులై 26

ఫీజు హెచ్చింపుకువ్యతిరేకంగాప్రారంభమైనసమ్మెవిషయంలో ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థులకు, అధికారులకు మధ్య ఒప్పందం కుదిరినదని శాసన సభలో ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య నేడు ప్రకటించారు.

అంట నగరాలలో విద్యా సంస్థల మూసివేతపై చర్చ జరపాలని కోరుతూ ప్రతిపక్ష సభ్యులు ప్రతిపాదించిన వాయిదా తీర్మానాలను అనుమతించటమా లేదా అనే విషయంపై సభ చర్చ జరుపుతుండగా జోక్యం చేసుకొని ముఖ్య మంత్రి వైస్ ఛాన్సెలర్ వద్ద మంత్రి అప్పుజీ టెలిఫోన్ ద్వారా తమకు సందేశం అందినదని విద్యార్థులకు వైస్ ఛాన్సెలర్‌కు మధ్య చర్చలు తుది దశలో ఉన్నట్టు, ఒప్పందంపై సంతకాలు జరగబోతున్నట్టు, ఆయన చెప్పారని అన్నారు.

ముఖ్య మంత్రి ప్రకటన అనంతరం సభాపతి వాయిదా తీర్మానాలను త్రోసివేస్తూ ఫీజు వ్యవహారం పూర్తిగా విశ్వ విద్యాలయానికి సంబంధించిన విషయమని అన్నారు.

ఉభయ పక్షాల మధ్య కుదిరిన ఒప్పందం వివరాలను ముఖ్యమంత్రి తమకు అందిన వెంటనే సభకు తెలియపరచగలరని కూడా సభాపతి అన్నారు.

శ్రీయుతులు రావి నారాయణరెడ్డి, పి. వెంకటేశ్వరు కలసి ఒకటి, శ్రీ జావిలాల గోపాలకృష్ణయ్య మరొకటి స్వతంత్ర పార్టీ ఉపనాయకులు శ్రీ పి. రాజగోపాల నాయుడు ఇంకొకటి మొత్తం మూడు వాయిదా తీర్మానాలను తీసుకొని చర్చిన విషయం పాఠకులకు విదితమే.

తీర్మాన ప్రతిపాదనకు అనుమతి నివ్వాలని పట్టుదలపడినట్లు శ్రీ జావి నారాయణ రెడ్డి రెండేళ్లకొకసారి ఫీజు హెచ్చింపడమనేది ఉస్మానియా విశ్వ విద్యాలయాధికారులకు ఒక అలవాటుగా మారినదన్నారు. ప్రస్తుత హెచ్చింపుతో న్యాయ కళాశాల లాటి కొన్ని కళాశాలలలో ఫీజు హెచ్చింపు మాటికి నూరుపాళ్లు అయిందని ఆయన అన్నారు.

ప్రతిపక్ష నాయకుడుగానైన, ఫీజు హెచ్చింపువల బాధితుడైన ఒక తండ్రిగా ఈ తీర్మానాన్ని ప్రతిపాదించ దలచానంటూ శ్రీ రెడ్డి ప్రభుత్వం విరాళం హెచ్చింపటం ద్వారా విశ్వవిద్యాలయాన్ని ఆదుకొని ఫీజు పెంచవలసిన అవసరం లేకుండా చేయటానికి బదులు తమ అధీనంలో ఉన్న పాఠశాలలను మూసివేసి సంతృప్తిపడి ఊరకొన్నదని అన్నారు.

రోజులు గడిచిన కొద్ది విద్యాభ్యాసం అంతకంతకు ఖర్చుతో కూడుకొన్న విషయంగా మారిపోతున్నదని పై మధ్యతరగతి వారికి కూడా ఉన్నత విద్యాభ్యాసం చేయడం కష్టసాధ్యంగా పరిణమిస్తున్నదని ఆయన అన్నారు.

ఫీజులు హెచ్చింపటంట్టు విశ్వ విద్యాలయంపై ఒత్తిడి చేయటానికి బదులు తెలంగాణా ప్రజలకు విద్యా సౌకర్యాలను కల్పించటానికి తెలంగాణా సెక్యూరిటీలను వాడుకోవాలని ప్రాంతీయ సంఘం చేసిన సిఫార్సును ప్రభుత్వం అంగీకరించ వలసినదని అన్నారు.

ఉపకార వేతనాల హెచ్చింపు

శ్రీ జావిలాల గోపాల కృష్ణయ్య వ్యవహరిస్తూ ఇవరకు శాసన సిఫారసులను కూడ మూసివేయ వలసిన మిగతా రెండవ పేజీలో

సిండికేట్ నిర్ణయం పునః పరిశీలన

హైదరాబాద్, జులై 26

ఫీజును హెచ్చింపకూడదని ప్రాంతీయ సంఘం తీర్మానించినందున సిండికేట్ తన నిర్ణయాన్ని పునఃపరిశీలిస్తుందని ఆంధ్రభూమి ప్రతినిధి తెలియ జేస్తున్నారు.

సమ్మె విరమణ జరగదు

విద్యార్థి నాయకుని ప్రకటన

హైదరాబాద్, జులై 26

ప్రాంతీయ సంఘం చేసిన సిఫారసను సిండికేట్ ఆమోదించేంత వరకూ సమ్మెను నిరవధికంగా కొనసాగించాలని ఉస్మానియ విశ్వవిద్యాలయ విద్యార్థుల కార్యాచరణ సంఘం నిర్ణయించిందని ఆ సంఘం అధ్యక్షుడు శ్రీకృష్ణమూర్తి ప్రకటిస్తున్నారు.

రేపటి నుంచి పాఠశాలలు ప్రారంభం

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ నిర్ణయం

హైదరాబాదు, జులై 26

జంటనగరాలలో జులై 28 నుంచి పాఠశాలలను తెరవడానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది.

రాజీ కుదిరినట్లు విధాన పరిషత్తులో విద్యా మంత్రి వెల్లడి

హైదరాబాదు, జులై 26

ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థులు కొనసాగిస్తున్న సమ్మె విషయంలో అధికారులకు విద్యార్థులకు మధ్య రాజీ కుదిరినట్లు నేడు ప్రశ్నోత్తరాల సమయంలో విద్యా మంత్రి శ్రీ పట్టాభి రామారావు వెలడించారు.

ఈ క్రింది విధంగా రాజీ కుదిరినట్లు కూడా ఆయన ప్రకటించారు.

(1) విద్యార్థులు సమ్మెను వెంటనే విరమించాలి.

(2) అల్లరి చర్యలకు దిగి అసిన నష్టాన్ని కలిగించినందుకు క్షమాపణలు, విచారాన్ని వ్యక్తపరుస్తూ విద్యార్థులు ఒక ప్రకటన జారీ చేయాలి.

(3) తమ ఉద్యమం వ్యక్తికి లేక ఒక్క విశ్వవిద్యాలయానికి చెందిన ఏ అధికారికి వ్యతిరేకంగా ఉద్దేశించబడలేదని విద్యార్థులు విస్పష్టప్రకటన ఒకటి చేయాలి.

(4) సంవత్సరానికి 1800 రూపాయలకు మించని ఆదాయం కలవారి పిల్లలందరికి పూర్తి ఫీజు మినహాయింపులు, ఉపకార వేతనాలు ఇవ్వటానికి సంబంధించిన ప్రతిపాదనలు వైస్‌ఛాన్సెలర్ సిండికేట్‌కు సమర్పించాలి.

(5) ఫీజు హెచ్చింపు సమస్యపై తెలంగాణా ప్రాంతీయ సంఘం ఆమోదించిన ఏకగ్రీవ తీర్మానాన్ని వైస్ ఛాన్సెలర్ సిండికేట్ పరిశీలనకు సమర్పించాలి.

(6) ఫీజు మినహాయింపులు ఏయే విద్యార్థులకు ఇవ్వాలనే విషయం నిష్పాక్షికంగా, విద్యార్థి సంఘ అధ్యక్ష కార్యదర్శులతో కూడిన కమిటీ నిర్ణయించాలి.

పార్టీ ప్రయోజనాలకోసం ప్రభుత్వకంపెనీల ధనం

విధాన పరిషత్తులో విమర్శలు

హైదరాబాద్, జులై 26

మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాలు ఎంతగా ప్రతిఘటించినా శ్రీశైలం ప్రాజెక్టును కొనసాగించి తీరాలని నేడు విధాన పరిషత్తులో పలువురు సభ్యులు వక్కాణించారు.

గవర్నరు ప్రసంగంపై నేడు కూడా చర్చ జరిగిన సందర్భంలో యీ సభ్యులు మాట్లాడారు.

పరిపాలనా రంగంలో ఉన్న అవినీతిని గురించి కూడా పలువురు సభ్యులు ప్రస్తావించారు. అయితే, యీ సమస్యను పరిష్కరించే మార్గం పై మాత్రం కాంగ్రెస్ సభ్యులు, ప్రతిపక్ష సభ్యులు ఏకీభవించలేక పోయారు.

స్వతంత్ర పార్టీ సభ్యుడు శ్రీ యం. వి. శాస్త్రి ప్రసంగిస్తూ, ప్రభుత్వ రంగంలోని కంపెనీల నిధులను పార్టీ ప్రయోజనాలకోసం వాడుకొంటున్నారని ప్రభుత్వాన్ని విమర్శించారు. కాంగ్రెస్ సభ్యుడు శ్రీ జి. రఘోత్తం రెడ్డి మాటాడుతూ అవినీతి అనేది దేశ వ్యాప్తంగా ఉన్నదని, అందువల్ల యిది జాతీయ సమస్య అని అన్నారు.

స్థానిక సంస్థలు

నామినేటెడ్ సభ్యుడు శ్రీ హెచ్. కె. పెర్వాన్ని ఇవాళ మొదటిగా మాటాడుతూ, స్థానిక సంస్థలను పార్టీ రహిత పద్ధతిలో నిర్వహించాలని సూచించారు. ఉర్దూను కూడా ప్రభుత్వ కార్యాలయాల్లో స్థానీయ భాషగా పరిగణించాలన్నారు.

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ వై. యస్ రావు ప్రసంగిస్తూ, పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న కృషిని ప్రశంసించారు.

కొత్తగూడెం, విశాఖపట్టణం ఎరువుల కర్మాగారాలను వ్యవసాయ రంగంలో కాకుండా ప్రభుత్వ రంగంలో నెలకొల్పి ఉండవలసిందన్నారు.

అంతర్వర్ణ వివాహాలు

స్వతంత్ర సభ్యుడు శ్రీ యం. వి. కృష్ణారెడ్డి మాటాడుతూ ఉద్యోగాలలో ప్రమోషనను వెనుక బడిన తరగతులవారికి రిజర్వు చేసేబదులు అంతర్వర్ణ వివాహాలు చేసుకొన్న వారికి ప్రోత్సాహం ఇచ్చి ఉన్నట్లయితే హరిజనులకు ఎక్కువ ప్రయోజనం సిద్ధించి ఉండేదన్నారు.

అవినీతి నిరోధక సంస్థను వెలకొల్పినందువల్ల అవినీతి సమస్య పరిష్కారం కాదనీ, వ్యక్తుల నైతిక స్థాయిని పామర్థ్యాన్ని పెంపొందించడానికి కృషి చేయటం ద్వారా అవినీతిని ఎదుర్కొనాలని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ జి. రఘోత్తమ రెడ్డి సూచించారు.

(మిగతా 3 వ పేజీలో)

ఆదాయపు పన్ను

జనాభా దామాషాపై రాష్ట్రాలకు పంపిణీ

ఆర్థిక సంఘానికి రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి

హైదరాబాదు, జులై 26

జనాభా ప్రాతిపదికపై ఆదాయపుపన్ను రాబడినంతటినీ, ఆయా రాష్ట్రాలకు పంపిణీ చేయాలనీ, ఆ విధంగా చేసినందువల్ల ప్రస్తుతం కంపెనీ లాభాలపై విధించేపన్నులో మార్పులవల్ల రాష్ట్రం నష్టపోదనీ తృతీయ ఆర్థిక సంఘానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమర్పించిన నివేదికలో విజ్ఞప్తి చేశారు.

వచ్చే ఆగస్టులో ఈసంఘసభ్యులు హైదరాబాదుకు రానున్నారు.

ఆంధ్రప్రదేశ్ రు 60కోటలోటును భరించవలసి వస్తున్నది. ద్వితీయ ఆర్థిక సంఘం ఏటా రు 4 కోట్ల సహాయం చేయాలని సిఫారసు చేసిన పిమ్మట కూడా ఈ లోటు వస్తున్నది.

ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌లో పన్నుల భారం అధికంగా ఉన్నదని తృతీయ ప్రణాళిక యీ పన్నులను ఇంకా అధికం చేయబోతున్నదని యీ నివేదికలో వెల్లడించారు. అమ్మకంపన్ను మినహా ఇతర విధాల ఆదాయంలేదు. ఇదిలా ఉండగా ఏదోరూపేణ రాష్ట్రానికి రావలసిన వాటాలను కూడా కేంద్రమే పన్నులో కలుపుకొని నిధి ఖర్చు పెరుగుతున్నది.

కంపెనీ లాభాలపై పన్నులతో చేసిన మార్పులవల్ల రాష్ట్రానికి రావలసిన వాటా కోల్పోవడం జరిగింది అదేవిధంగా కేంద్ర ఎక్సైజు సుంకం విషయంలో కూడా జరిగింది రైల్వే ప్రయాణికులపై విధించే పన్నును రైల్వే ఛార్జీలలో కలిపివేయడంవల్ల కూడా రాష్ట్రాదాయం దెబ్బతిన్నది అని ఆ నివేదికలో నూచించారు.

చక్కెర, వస్త్రాలు, పొగాకు మొదలైన వాటిపై విధించే అదనపు ఎక్సైజు సుంకాన్ని ఎక్సైజు రెవిన్యూతో కలిపివేయాలని సూచించారు.

ఎక్సైజు సుంకం విధింపు సంబంధించి, వస్తువుల ధరలలో మార్పేమీలేదు.

రైల్వే ఛార్జీలపై విధించే పన్ను మూలంగా వచ్చే ఆదాయాన్ని మొత్తం రైల్వే ఛార్జీల ద్వారా వచ్చే ఆదాయంలో కొంత శాతం ఉండాలని నిర్ణయించాలన్నారు.

ద్వితీయ ఆర్థిక సంఘం సిఫారసు సమసరించి ఏటా రు 4 కోట్లు వంతున ఇవ్వవలసిన విరాళాల సహాయాన్ని కొనసాగిస్తూ, దానికి అదనంగా తృతీయ ప్రణాళికలో మరో రు 6 కోట్లు ఏటా ఇవ్వవలసిందిగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కోరింది

మంత్రులులేని శాసనసభ

హైదరాబాదు, జులై 26

నేటి శాసనసభాభవనంలో గవర్నరును అభివందించటానికి సంబంధించిన తీర్మానంపై చర్చలేవీ జరుగుతుండగా శ్రీ జావిలాల గోపాల కృష్ణయ్య లేచి సభలో ఒక్క మంత్రి కూడా లేరని తెలియపరచడంతో సభాపతి స్థానంలో ఉన్న శ్రీ మతి లక్ష్మీకాంతమ్మ ప్రసంగాలను ఆపివేయించి మంత్రులకోసం కబురుపంపించారు.

ముఖ్య మంత్రి రాగానే సభలో కనీసం ఒక్క మంత్రి అయినా ఉండేటట్టు చూడమని సభాపతి అర్థించారు.

ఉపముఖ్యమంత్రిని ఉండమని చెప్పుతూ తాను వెళ్ళానని, ఆయన కూడా వెళ్ళినట్టున్నారని ముఖ్య మంత్రి అన్నారు.

"ఉప ముఖ్య మంత్రుల సంఖ్య పెంచితేగాని ప్రమాదం ఏర్పడదు." అని అప్పుడు ప్రసంగిస్తున్న శ్రీ శ్రీనివాసరావు అన్నారు.

ప్రభుత్వ ప్రదర్శనలలో మద్యాల నిషేధం

న్యూఢిల్లీ జులై 26

ఏ ప్రదర్శనలోను లేక సంతలలోను మద్యాలు వాడకూడదని కేంద్ర ప్రభుత్వం నిశ్చయించింది. విదేశాలలో భారత ప్రభుత్వం ప్రదర్శించే వాణిజ్య ప్రదర్శనలకు కూడా యిది వర్తిస్తుంది.

రాబోయే కొదిమాసాలో ప్రభుత్వం అనేక ప్రదర్శనల్లో పాల్గొనబోతున్నది. జర్మనీ అంతర్జాతీయ ప్రదర్శనం, రొమానియా వాణిజ్య ప్రదర్శనం, జపాన్ ప్రదర్శనం, బాలీలు పిడ్నీ వాణిజ్య సంత, డెమాస్కస్ అంతర్జాతీయ వాణిజ్య సంత, ఆడిస్ అబాబాలోను, అమ్మాన్‌లోను ఏర్పాటు చేయబోయే భారతీయ ప్రదర్శనలు మొదలైనవన్ని త్వరలో ఏర్పాటు చేస్తారు.

బిజెర్తాకు హడుర్షెల్లు రాక

ట్యునిస్, జులై 26

ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ డాగ్ హమర్షెల్డ్ ట్యునిస్ నుంచి బిజెర్తాకు నేడు వచ్చారు.

ప్రభుత్వంతో పబ్లిక్ సర్వీస్ కమిషన్ విభేదాలు

రెండు వ్యవహారాలలో ఏర్పడినట్లు కమిషన్ నివేదికలో వెల్లడి

హైదరాబాదు, జులై 26

ఒక బాక్ డెవలప్‌మెంటు అధికారి వ్యవహారంలోను, సివిల్ సర్వీసు శాఖకు చెందిన ముగురు ఉద్యోగుల దరఖాస్తుల విషయంలోను రాష్ట్ర ప్రభుత్వానికి, పబ్లిక్ సర్వీసు కమిషనుకు అభిప్రాయభేదాలు వచ్చినట్టు 1958 ఏప్రిల్ 1 నుంచి 1959 మార్చి 31 వరకు, కమిషన్‌వారు తయారు చేసిన నివేదికద్వారా వెల్లడైంది. ఈ విషయాన్ని నేడు శాసనసభలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య వెల్లడించారు.

మొదటి వ్యవహారం

బాక్ డెవలప్‌మెంటు అధికారిపై ప్రభుత్వం కొన్ని నేరారోపణలు చేసింది. అతనిని ఆ పదవినుంచి తొలగించి దానికన్న తక్కువ హోదాగల సాంఘిక విద్యాధికారిగా నియమించాలని ప్రభుత్వం నిర్ణయించింది కాని పబ్లిక్ సర్వీస్ కమిషన్ దానికి ఆమోదించలేదు. ఈ అధికారిని మరి ఆటి ఉద్యోగంలో నియమించి రెండేండ్లనుంచీ అతనికి రావలసిన ఇంక్రిమెంటును నిలిపివేయమన్నారు

ఇతని మీద నేరాలు రుజువైనా కొన్ని ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా అతనికి విధించవలసిన శిక్షను తగ్గించాలన్నారు 1954 అక్టోబరులో అతను బాక్ డెవలప్‌మెంటు అధికారిగా చేరాడు. దాదాపు 2 సంధ్రు మాత్రమే అతనికి శిక్షణ ఉన్నది అతనికి అనుభవం లేకపోవడానికి తోడుగా, అనుచితంగల ఆకాంక్షలు గుమాస్తాకూడా అతనికి లభించలేదు కనుక కొని సాంకేతికమైనవలో పాలు మినహా, అతను ధనాపహరణ ఏమీ చేయలేదు ఈ లోపాలేనా అభివృద్ధి ప్రణాళికలను అమలు చేయటంలో, అతను అత్యుత్సాహాన్ని ప్రదర్శించిన కారణంగా జరిగినవేనని పబ్లిక్ కమిషన్ అభిప్రాయపడింది అతడిని కూడా యీ లోపాలపై అభ్యంతరం పెట్టలేదు. కలెక్టరు చేసిన ఒక రిమార్కు మినహా అతని ప్రవర్తన యథాతథ సక్రమంగానే ఉన్నదని అతని ఫైళ్ళునిల దుజువైంది.

కొన్ని చేతివ్రాతల నమూనాలు వంగీత పరికరాలు మొదలైనవాటిని కొనుగోలు చేసేందుకు, ప్రభుత్వం ఆమోదించిన అభివృద్ధి కార్యక్రమాలలో పిటిని పొందు పరచలేక పోయినా, యీ అధికారి రు. 10 వేలు మంజూరు చేశాడనీ. ఇక ఒకరిద్దరు లాలూచివడి ఇలా చేశాడనీ ఇలాంటి అధికారి ఆ పదవిలో ఉండటానికి అనర్హుడనీ ప్రభుత్వం భావించి అతనిని తొలగించింది.

అతనిని ఆ పదవినుండి తొలగించి, సాంఘిక విద్యాధికారిగా నియమించింది. ప్రభుత్వం నిర్ణయం కమిషన్ వారి సలహాను ఈ వ్యవహారంలో ప్రభుత్వం నిరాకరించింది.

రెండవ వ్యవహారం

ఇకపోతే రెండవ వ్యవహారం: సివిల్ సర్వీసు శాఖకు చెందిన ముగ్గురు ఉద్యోగులు పెట్రోలును అపహరించిన నేరానికి వారిని ఉద్యోగంనుండి తొలగించారు విధానాలను అమలు పరచడంలో ఉన్న అవకతవకల దృష్ట్యా యీ బరువు ఉత్తరువులను నిలిపివేయాలని నిర్ణయం కమిషన్‌వారు సూచించారు. ఈ కమిషనునివేదికలోమరోవిషయం కూడా వెల్లడైంది సాంఘిక విద్యా నిర్వహణాధికారు. ప్రవర్తనసహాయకులుమొదలైనవివలకుఅభ్యర్థులను సేకరించే బాధ్యతను ప్రభుత్వం యీ కమిషనుకు అప్పగించింది, ఆ బాధ్యతలను కమిషన్ నిర్వహించబోయే సమయానికి ప్రభుత్వం వారికి అప్పగించినబాధ్యతలను ఉపసంహరించుకొన్నది.

న్యూయార్కు పత్తి

న్యూయార్కు, జులై 21

ప్రారంభ ధర	34.46
ముగింపు ధర	34.45

బొంబాయిలో కుంభవృష్టి

బొంబాయి జులై 26

బొంబాయి నగరంలో గతరాత్రి నేటి ఉదయం కుంభవృష్టి కురిసింది విమానాలు, రైళ్ళ రాకపోకలు పూర్తిగా నంబించి పోయాయి.

గత 24 గంటలలోనూ 8 సెంటిమీటర్లు వర్షం కురిసినట్టు కొలాబా కేంద్రం, 7 సెంటిమీటర్ల వర్షం కురిసినట్టు శాంతాక్రూజ్ కేంద్రం నమోదు చేశాయి.

ఇరాక్ ఘర్షణల్లో 48 మంది మృతి

ఇస్తాంబుల్, జులై 26

ఉత్తర ఇరాక్‌లో మితవాదులకూ, కమ్యూనిస్టు అనుయాయులకు జరిగిన ఘర్షణలో 48 మంది మరణించినట్టు తెలుస్తున్నది

కమ్యూనిస్టు అనుయాయులైన బర్జానీ తెగవారు రికొనారిచేగ్రామాన్ని తెగలబెట్టటంవల్ల జరిగిన ఘర్షణ కారణంగా గత వారంలో ఇరాక్‌నుంచి టర్కీలో ఆశ్రయం కోరి వారు ప్రవేశించారనీ, వారిలో 60 మంది సైనికులూ, ఇద్దరు అధికారులుకూడా ఉన్నారు. ఈ చనిపోయిన వారిలో పిరాన్షహరుయిన ముగురు సైనికులూ 45 మంది పై తెగవారూ ఉన్నారట.

ఇప్పటికి 800 మంది పైగా టర్కీలో ఇరాక్ నిర్వాసితులు ప్రవేశించారనీ, వీరికటర్కీ వైమానిక దళం ఆహారం సరఫరా చేస్తున్నదనీ తెలుస్తున్నది.

ఉమ్మడి మార్కెట్ బ్రిటన్ ప్రవేశం ఆఫ్రికాకు దెబ్బ

మాస్కో, జులై 26

ఐరోపా ఉమ్మడి మార్కెటులో బ్రిటన్ ప్రవేశించటం "ఆఫ్రికా దేశాల స్వతంత్ర తటస్థ విధానాన్ని రూపు మాపటమే" అని ఘానా రష్యాల సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు ముడి పదార్థాలు సరఫరా చేసేపరిస్థితిలోనే ఆఫ్రికా దేశాలు ఉంచటానికి ఇది బ్రిటన్ వేసిన పథకమనికూడా ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ ప్రకటనపై ఘానా అధ్యక్షుడు న్క్రుమాఎన్‌క్రుమా, రష్యా అధ్యక్షుడు సంతకాలు చేశారు.

నేడే కళాశాలలు తెరవమని ఉస్మానియా ఉపాధ్యక్షుని ఆదేశం

ఉస్మానియా విశ్వవిద్యాలయం, జులై 26

ఉస్మానియా విశ్వవిద్యాలయ రిజిస్ట్రారీ ఈక్రింది ప్రకటనను నేటి రాత్రి పత్రికలకు విడుదల చేశారు

"విద్యార్థి నాయకులు సమ్మెను ఉపసంహరించు కొన్నందునా విశ్వవిద్యాలయ అధికారిపైనకాని విధించిన పైనకాని వ్యతిరేక మార్పకంగా ఉద్యమం నడుపలేదని వారు అనందిగ్ధంగా ప్రకటించి నప్పుడునూ, ఉద్యమం వందర్భంలో ప్రభుత్వ అన్ని ధ్వంసమైనందుకు వారు విచారాన్ని సంతాపాన్ని తెలియజేస్తినందుననూ, ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రాంతంలోని ఉస్మానియా కళాశాలలను, గురువారం జులై 27 నుంచి తెరవమని ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు ఆదేశించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలలు కూడా ఇదేవిధంగా చేయవచ్చును.

బకాయిలు పూర్తిగా చెల్లిస్తేనే కాంగ్రెస్ టికెట్లు

హైదరాబాదు, జులై 26

పార్టీకి ఇవ్వవలసిన చందాల బకాయిలు లేవని ఒక ఋజువు చూపితేకాని శాసన సభలలోని, పార్లమెంటులోని ప్రస్తుత సభ్యులకు కాంగ్రెస్ టికెట్టుఇస్తారనితెలుస్తున్నది

శాసనసభల లోని, పార్లమెంటులోని ప్రస్తుత సభ్యులు పెక్కుమంది పెద పెద్ద మొత్తాలు బకాయి పడ్డారని తెలుస్తున్నది.

హైదరాబాదు, జులై 26

హైదరాబాదు నూనె గింజల వర్తకసంఘంవారు దేశంలో వరదబాధితుల సహాయానికై విరాళాలు వసూలు చేయడానికి నిర్ణయించారు.

హైదరాబాదు కౌల్దారీ బిల్లుపై నివేదికసమర్పణ: గౌ॥ సభ్యుడు గడువుపొడిగింపు

హైదరాబాదు, జులై 26

ఆంధ్ర ప్రదేశ్ కౌలుదారీ చట్టం (1960) పై జాయింట్ సెలెక్టు కమిటీ నివేదిక సమర్పించవలసిన గడువును నవంబర్ 30 వరకూ ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ పొడిగించింది. గడువును పొడిగించాలని ఉప ముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి కోరారు.

సెప్టెంబర్ 30 వరకే గడువును పొడిగించాలనికమిటినివర్కర్యవస్థీకరించాలనీ కోరుతూ ప్రతిపక్ష నాయకుడు శ్రీ సుందరయ్య ప్రతిపాదించిన సవరణను శాసనసభ తిరస్కరించింది.

సెలెక్టు కమిటి స్థాయిలోనే బిల్లులోని కొన్ని ప్రముఖ నిబంధనలను సవరించాలని ప్రభుత్వం కృషి చేసిందని శ్రీ సుందరయ్య అరోపించారు. బిల్లును శాసన సభ ఆమోదించి సెలెక్టు కమిటికి సమర్పించిందని అన్నారు. కనుక పరోక్షంగా కొన్ని నిబంధనలను సవరించడం సత్సంప్రదాయం కాదన్నారు బిల్లుపై శాసనసభలో చర్చలు జరుగుతుండంగానే తాను కొన్నిసవరణలను ప్రభుత్వం ప్రతిపాదించి వుండవలసిందన్నారు. బిల్లు పరిశీలనలో కూడా అనవసర జాప్యం జరుగుతున్నదన్నారు.

సెలెక్టు కమిటీ సభ్యులు కొంతమంది ఆ కమిటి సమావేశాలకు హాజరు కాకుండా వుంటున్నందువలనే బిల్లు పరిశీలనలో జాప్యం అయినదని శ్రీ కె. వి. రంగారెడ్డి అన్నారు. నవంబరుకు ముందుగానే బిల్లుపై శాసనసభలో చర్చలు జరగవచ్చునని వచ్చే శీతాకాలం సమావేశంలో అది చట్టం రూపం ధరించవచ్చునని ఆయన అన్నారు.

పదేళ్ళ అనంతరం పదవీ విరమణ

మొరార్జీతో గుజరాత్ మంత్రుల చర్చలు విఫలమయ్యాయట

న్యూఢిలీ, జులై 26

దశవత్సరాలనంతర పదవీ విరమణ నియమం ప్రకారం వచ్చే సాధారణ ఎన్నికలలో గుజరాత్ కాంగ్రెస్ తరపున అభ్యర్థుల నిర్ణయం అన్న అంశంపై గత రాత్రి శ్రీ మొరార్జీదేశాయితో జరిపిన గుజరాత్ మంత్రుల సంప్రదింపులు విఫలమయ్యాయి

గుజరాత్ ముఖ్యమంత్రి డాక్టర్ జీవరాజ్ మెహతా ఈ సంప్రదింపులలో పాలొన కుండానే ఢిల్లీలో మూడు రోజులు గడిపి నేడు బొంబాయికి తిరిగి వెళ్ళారు.

మిగిలిన యిరువురు మంత్రులు శ్రీయుతులు ఢేబర్, మొరార్జీలతో సంప్రదింపులు కొనసాగించేందుకై నగరంలోనే వున్నారు.

శ్రీ పరీఖ్‌తో కలియ వచ్చిన పత్రికా విలేకరులకు తమ సంప్రదింపుల గురించి ఏమీ తెలియ చేయడానికి నిరాకరించారు.

పంచాంగం

గురువారం
27 జులై, 1961

శ్రీ పవ సంవత్సర ఆషాఢ శుద్ధ పౌర్ణమి రాత్రి 1-20 వరకు, ఉత్తరాషాఢ రాత్రి 11-26 వరకు, వర్జ్యం ఉదయం 9-19 మొదలు 10 41 వరకు, పునః వర్జ్యం రాత్రి 2-57 మొదలు 4 21 వరకూ.

వ్యాపారస్తులకు :- వెండి బంగారాలు నిలకడ. వృత్తి నూలు మంది మానెలు తేజి. వస్త్రము, మిర్చి మంది. చింతపండు, బెల్లం తేజి ధాన్యాలు అవరాలు నిలకడ

రైతులకు :- కోతలకు, నాటకు, ధాన్యాలు, నిల్వ చేయుటకు, మంచిది.

మంచి చెడలు :- పుణ్య కార్యాలకు, దేవతా దర్శనములకు, మంచిది వృత్తి వ్యాపారాలకు సామాన్యముగా ఉండును. ప్రయాణాలకు, గృహములు మారుటకు, డబ్బు ఇచ్చి పుచ్చుకోడాలకు, పెట్టుబడులకు, స్పెక్యులేషన్‌కు మంచిది కాదు.

అదృష్ట సంఖ్యలు :- 3 4-1

ఆంధ్రభూమి

గురువారం జులై 27, 1961

సచివాలయ భవనాలు

రాష్ట్ర సచివాలయ భవనాలను బేగంపేటలో నిర్మించాలనే మంత్రివర్గ నిర్ణయానికి నగరంలో వచ్చిన ప్రాతికూల్యం ఆశ్చర్యకరంగా వుంది. సచివాలయం నగరం మధ్యలో అందరికీ అందివుచ్చుకున్నట్లు వుండాలనే వాదంతో మేము ఏకీభవించలేము. ఇది వరకే మే మీ విషయాన్ని స్పష్టం చేసివున్నాము. ప్రజలు పనులుచేయించుకునేందుకు సచివాలయం చుటూ తిరగవలసిన అవసరం లేకుండా పరిపాలనా పద్ధతులను, ప్రభుత్వ విధానాలను సంస్కరించాలని, పంచాయతీ రాజ్ స్థిరపడి, అధికార వికేంద్రీకరణ జరిగిన తోడుత ప్రజలకు సచివాలయంతో నిత్యం పనివుండవలసిన అవసరం లేదని కూడా ఇదివరకే వివరించాము. సచివాలయ భవనాల నిర్మాణానికి ప్రతిపక్ష నాయకుడు సూచించినట్లు నలభై కోట్ల రూపాయలు ఖర్చు చేయడం అంత సమంజసంగాదు. అయితే ప్రస్తుత భవనాలకు 120 లక్షల రూపాయలను మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేయ దలచిందనీ, ఇప్పుడు వివిధ కార్యాలయాలకు అద్దెక్రింద సంవత్సరానికి ఏడు లక్షల రూపాయాలకు పైగాచెల్లిస్తున్నట్లు, సచివాలయ భవనాల నిర్మాణం పూర్తి అయిన తరువాత ఈ ఖర్చు పూర్తిగా తగిపోగలదని ముఖ్యమంత్రి ప్రకటించారు.

నగరంలో ప్రస్తుతం అనేక ప్రభుత్వ కార్యాలయాలున్న భవనాలను చూస్తే, ఉద్యోగులు ఏ నైతిక పరిస్థితులో పనిచేస్తున్నారో పరిశీలించితే ఈ కార్యాలయాలన్నిటినీ ప్రభుత్వం స్వంత భవనాలోకి మార్చాలని సచివాలయ నూతన భవనాల నిర్మాణాన్ని వ్యతిరేకిస్తున్న వారందరూ సూచించగలరు. కొన్ని కార్యాలయాలు మురికివాడలను మురికిపిస్తున్నవి కూడా. పరిశ్రమల వాణిజ్య డైరెక్టరు కార్యాలయం ప్రభాస భవనంమనంగా కన్పించనచ్చును. కాని కొన్ని శాఖలు పక్కనున్న వసారాల్లో పనిచేయడం అక్కడి పనిచేసే అధికారులకేగాక, రాష్ట్ర ప్రభుత్వానికి కూడా గౌరవ ప్రదంగాలేదు. అలాగే రాష్ట్ర ప్రభుత్వ సమాచార పౌర సంబంధాలశాఖ కార్యాలయంలో పగలు, రాత్రికి, చీకటి వెల్తురుకు భేదం తెలియదు. కొన్ని కార్యాలయాలు ఇంచుమించు భూగర్భ గృహాల్లో వుంటున్నవి. ప్రస్తుతం సచివాలయం వుంటున్న భవనాలను ఎంత విస్తృతం చేసినా, ఎంతగా వృద్ధిచేసినా, ఈ కార్యాలయాలన్నీ అందులో ఇమడక పోవచ్చును. అన్ని కార్యాలయాలను ఇప్పటి సచివాలయ ఆవరణలో ఏర్పాటు చేయడానికి ఏ మాత్రం అవకాశంవున్నా, ఆ అవకాశాన్ని పరిశీలించవలసిందే. కాని రాష్ట్ర ప్రభుత్వం కొంత కాలంగా సచివాలయం నూతన భవనాల నిర్మాణానికి అనుకూలమైన స్థలాన్ని చూస్తూనే వుంది. బేగంపేటలో సచివాలయ భవనాలను నిర్మించాలనే ప్రతిపాదన కూడా కొంతకాలంగా ప్రభుత్వ పరిశీలనలోవుంది. కనుక ఈ నిర్ణయం హఠాత్తుగా గాని, అనాలోచితంగా గాని జరగలేదు.

సచివాలయానికి బేగంపేటలో కొత్తగా భవనాలను నిర్మించడంతో రాష్ట్ర రాజధాని నగరంలోని ఇతర ఇంబ్బందులు కూడా అనేకం తొలగిపోగలవు. విధానసభ శాసన మండలి కార్యాలయాలు కూడా సచివాలయ ఆవరణలో ఏర్పాటైతే, ఇప్పటి భవనాలను వృద్ధి పరుచుకొని న్యాయస్థానాలను గాని, ఇతర ముఖ్య కార్యాలయాలను గాని ఏర్పాటు చేసుకోవచ్చును. వీటన్నింటినీ విచారించితే, రాజధాని అవసరాలను గమనించితే సచివాలయానికి నూతన భవనాల నిర్మాణం అవశ్యకమని స్పష్టం కాగలదు.

వరంగల్ వైద్యకాలేజి యాజమాన్యం

ప్రభుత్వం గైకొంటుందట

హైదరాబాదు, జులై 26

వరంగల్ వైద్య కళాశాల యాజమాన్యాన్ని ప్రభుత్వం తీసుకోలేదనీ, కళాశాలలోని 50 సీటను మాత్రమే తీసుకున్నదనీ, క్రమంగా యాజమాన్యాన్ని కూడా ప్రభుత్వం తీసుకొంటుందనీ తెలుసున్నది.

ప్రైవేట్ కళాశాల వైద్య విద్యార్థులు

ప్రభుత్వ కళాశాలకు మారటానికి అనుమతి నిరాకరణ

హైదరాబాదు, జులై 26

ప్రైవేటు వైద్య కళాశాలల నుంచి పీ- ప్రొఫెషనల్ కోర్సులో ఉత్తీర్ణులయిన అభ్యర్థులు కొంతమంది ఆకళాశాలల నుంచి ప్రభుత్వ వైద్య కళాశాలలో యం బి బి యస్ మొదటి సంవత్సరం తరగతిలోకి బదిలి చేయమని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసివున్నారు. యం బి బి యస్ మొదటి సంవత్సరం తరగతిలోకి విద్యార్థులను రాష్ట్రంలోని అయా ప్రాంతాలలో వైద్య కళాశాలలలోకి ఎన్ను కొనటానికి నియోజించిన నిబంధనల ననుసరించి చేస్తున్నటం జరుగుతుంది ఈ నిబంధనలను ఆరోగ్యశాఖ నుండి 1961 మే 30 వ తేదీన వెలువడిన జి ఓ 1751 జి ఓ 1750 లో ఆంధ్ర తెలంగాణాలకు పేర్కొనటం జరిగింది ఈ నిబంధనలు ఖచ్చితంగా అనుసరించ బడతాయి.

విరాళాల ద్వారా సాధించిన కళాశాలకు ప్రభుత్వ కళాశాలను చేర్చుకోవటం విషయంలో రెండింటికి విభిన్నమయిన షరతులు వుండటంవల, అయ్యే ఖర్చు లో కూడా తేడా వున్నందువల్ల, ప్రైవేటు కళాశాలనుంచి ప్రభుత్వ కళాశాలకు విద్యార్థుల బదిలీని అంగీకరించడం ఉత్తమం కాదని రాష్ట్రంలోని మూడు విశ్వ విద్యాలయాలు తీర్మానించాయి. ఏమయినప్పటికీ ఒక్క విశ్వవిద్యాలయ ప్రాంతంలో, అధ్యయన తొలి యం. బి బి ఎస్ ఉత్తీర్ణమయేంతవరకు అలాంటి మార్పులు అనుమతించకూడదు.

కాబటి ప్రైవేటు-(విరాళాలకోటా-) కళాశాల నుంచి ప్రభుత్వ వైద్యకళాశాలకు తొలిసంవత్సరం యం. బి తరగతికి మార్చమని పెట్టుకునే దరఖాస్తులను పరిశీలించరాదని ప్రభుత్వం నిర్ణయం చేసింది.

టెలిఫోన్లు జాలక్కడ

అప్పన్నపులుగా మూడు రాష్ట్రపతి డా రాజేంద్రప్రసాదు మాట్లాడటానికి ఢిల్లీ వెళ్ళిన, మత్స్య ప్రదేశ్ గవర్నర్ శ్రీ హెచ్ వి పటాస్కర్ నిన్న సాయంత్రానికి యిక్కడికి తిరిగి వచ్చారు.

రాజకీయాలలో మాజీగవర్నర్ల పునః ప్రవేశం

—:(o):—

కాంగ్రెస్ అధిష్ఠానవర్గం విముఖత

న్యూఢిలీ, జులై 26

ఈసంవత్సరంలో పదవీ విరమణ చేయనున్న పలువురు గవర్నర్లను 1962 మార్చి నెలాఖరు వరకు ఆ పదవులలో ఉండవలసినదిగా కాంగ్రెస్ అధిష్ఠాన వర్గం కోరినట్టు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

ప్రస్తుతం గవర్నర్లుగా ఉన్న పలువురు వ్యక్తులు తిరిగి రాజకీయాలలో ప్రవేశించాలని సంకల్పించటంతో కొత్తగా గవర్నర్లుగా నియమించటానికి ఎవరు లభ్యమవుతారనే విషయం ఎన్నికలు అయిపోయిన తరువాత కాని తెలియదు. ఇప్పుడు కేంద్రంలో మంత్రులుగా ఉన్న శ్రీయుతులు కె సి. రెడ్డి, కనుంగోలు ఎన్నికలలో పోటీ చేయటంలేదు. అలాగే కొందరు రాష్ట్రమంత్రులు ఉదాహరణకు మద్రాసులో శ్రీ ఎం. భక్తవత్సలం కూడా పోటీ చేయటంలేదు ఇక కొందరు మాజీముఖ్యమంత్రులుకూడా ఉన్నారు. ప్రతిభావంతులు, ప్రజాసేవా ధురంధరులైన వ్యక్తులను అధికారంలో ఉన్న పార్టీ గవర్నర్లుగా నియమిస్తూ ఉండటం పరిపాటి కొతగా ఎందరువ్యక్తులు లభ్యమవుతారనేవిషయం ఇప్పుడేచెప్పటం కష్టం

అదీగాక శాసనసభలలో, పార్లమెంటులోను వీలైనంతమంది యువతరం వారికి సానం ఇవ్వాలని అధిష్ఠాన వర్గం యోచిస్తున్న దృష్ట్యా కూడా టిక్కెట్టు ఆశించిన ప్రస్తుత గవర్నర్లందరికీ అవి లభ్యంకావటం కష్టం. కనుక ఈకారణంచేత ఏర్పడే ఇబ్బందినుంచి తప్పించుకోటానికి కూడా అధిష్ఠానవర్గం ఈ ఉపాయాన్ని ఆలోచించినది పైగాప్రస్తుత గవర్నర్లలో కొందరిని పునర్నియమించటం. ఇతర రాష్ట్రాలకు బదిలీ చేయటం కూడా సంభవం.

అదీగాక అనుభవజ్ఞులైన వారిని గవర్నర్ పదవులలో ఉంచినటు అయితే రాష్ట్రాలలో వివిధపక్షాల మధ్య చెలరేగుతున్న సంఘర్షణలను అదుపులో పెట్టడానికి కూడా అవకాశం ఉంటుంది.

మాస్కో, జులై 25

కాంగో పార్లమెంటు వెంటనే పని ప్రారంభించాలని రష్యా వేడు కోరినది.

గ్రామ సహకార సంఘాలు, పంచాయతీల సంబంధాలు

—:(o):—

పరిశీలక బృందం నియామకం

న్యూఢిల్లీ, జులై 25

గ్రామ సహకారసంఘాలు, పంచాయతీలు, వాటిపై సంస్థలకు గల సంబంధాలనుగురించి పరిశీలించడానికి భారత ప్రభుత్వం ఒక నిర్వహణ బృందాన్ని నెలకొల్పారు.

ఈ బృందంలో 8 మంది సభ్యులున్నారు వారిపేరు: శ్రీ యస్ డి మిశ్రా కేంద్ర సమాజ వికాస సహకార మంత్రిత్వశాఖ పార్లమెంటరీ కార్యదర్శి (అధ్యక్షుడుగా శ్రీ బింతా మణి పాణిగ్రాహి (యం. పి) శ్రీ హెచ్. సి. మధుర్ (యం పి) శ్రీ యస్ యం జోషి (మహారాష్ట్ర శాసనసభ్యుడు) శ్రీ పి కేశవరావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకారయూనియను అధ్యక్షులు శ్రీ ఎ. ప్రకాష్, పంచాయతీ కమిషనరు, కేంద్ర సమాజ వికాస సహకార మంత్రిత్వశాఖ శ్రీ రాంసింగ్, జాయింటు అభివృద్ధి కమిషనరు, రాజస్థాన్ శ్రీ డి డి. గోస్వామి, సంయుక్త కార్యదర్శి కేంద్రసమాజ వికాస సహకార మంత్రిత్వశాఖ (కార్యదర్శి).

కొన్ని నిరితరాష్ట్రాలలో పంచాయితీరాజ్యం, సహకార సంఘాలకు గల సంబంధాలను ఈ బృందం పరిశీలించి. పంచాయితీల యొక్క, సహకార సంఘాలయొక్క బాధ్యతలను కేటాయించడానికి కొన్ని సూచనలు చేసారు ఆ రెండింటి మధ్య సమన్వయ సాధనకుకూడా సిఫార్సులు చేస్తారు.

అసెంబ్లీ ప్రశ్నోత్తరాలు:

వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు, వైద్యుల కొరత. చెయ్యేరు వంతెన

హైదరాబాద్, జులై 26

ఆక్రమంగా ప్రవర్తించినట్లు ఋజువైనా, అనుమానాలు తీవ్రంగా కలిగినా ఆ అధికారులపై తీవ్ర చర్యలు తీసుకోవలసిందిగా ఉత్తరువులు జారీ అయినట్లు నేటి శాసన సభా సమావేశంలో ముఖ్య మంత్రి శ్రీ సంజీవయ్య వెల్లడించారు.

ప్రభుత్వోద్యోగాలలో వెనుకబడిన జాతులకు 38 శాతం మాత్రమే కేటాయింపు జరిగిందనీ, 50 శాతదనీ ముఖ్య మంత్రి మరో ప్రశ్నకు సమాధానంగా అన్నారు.

ఈ కేటాయింపును అమలు జరుపవలసిందిగా జిల్లా పరిషత్తులకు కూడా ఉత్తరువులు జారీ అయాయన్నారు కొన్ని పరిషత్తులకు ఇవి అంది ఉండకపోతే ప్రభుత్వం అయేర్పాటుచేసి దాని అమలుకు చర్య తీసుకుంటుందన్నారు

రెవెన్యూ ఉద్యోగులు

రెవెన్యూ శాఖనుండి వేర నిరోధకశాఖను విడుచేసినంత మాత్రంచేత శిక్షాస్మృతిలో వారు ఉత్తీర్ణులు కానవసరం లేదనుకోవడం కూడదనీ, పరిపాలనా పరమైన అశ్రమ సమావేశాలను నిరోధించడం తుపాకీ మందు సామానులను లైసెన్సు లీయడం రెవెన్యూశాఖ చేతిలో ఉన్నంతకాలం వాకవి తెలియాలనీ, శ్రీ జి రామిరెడికి ఉపముఖ్య మంత్రి సమాధానమిచ్చారు.

చెయ్యేరు వంతెన

కడప జిల్లా చెయ్యేరు వంతెన ఇరవై సంవత్సరాల అభివృద్ధి పథకంలో మొదటి దశలోనే చేర్చామనీ, అయితే దానికి సంబంధించిన అంచనాలు వేరలేదనీ, శ్రీ పార్థసారథికి మంత్రి శ్రీ అలూరి సమాధాన మిచ్చారు.

జూలాపుట్ డామ్‌నుండి మాచ్ ఖండ్ గుండా సుమారు 1000 ఘ. అ. నీరు గోదావరిలో పడుతుందనీ, 1960 జనవరి నుంచి ఏప్రిల్ వరకూ పెకనుకు 1080 అ. అడుగుల నీరు పడిందనీ శ్రీ ఎం. వెంకటామరాజు ప్రశ్నకు జవాబిచ్చారు. మాచ్‌ఖండ్ ముఖ్యంగా జల విద్యుదుత్పత్తికి వినియోగ పడేదికనక దానికవసరమైన నీటినే వదులుతా రన్నారు.

జూలాపుట్ రిజర్వాయరు ఈ సంవత్సరం నిండుగాలేనందున ఎక్కువ నీటిని విడుదల చెయ్యలేక పోయామన్నారు,

జాగార్జునసాగరం దక్షిణ కాలువ మండి కొన్ని ప్రాంతాలను డామ్ అధికారుల సూచనానుసారం తొలగిస్తున్నామనీ, అయితే ఇప్పుడప్పుడే ఆ ప్రాంతాలను తెలపడం కష్టమనీ శ్రీ శివ్వయ్యకు జవాబిచ్చారు,

తెలీదు

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, పి. వెంకటేశ్వర్లు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఆంధ్రవిశ్వకళాపరిషత్తు ఆరంభించిన వ్యాపార నిర్వహణలో యం. ఏ, తరగతిని ప్రభుత్వం గుర్తించలేదనీ విద్యా, రవాణా శాఖా మంత్రి అన్నారు.

లండన్‌లోని ఇండియా భవన గ్రంథాలయంలో తెలుగుపుస్తకాలేమున్నాయో తెలుసునా? అని శ్రీ వేమయ్య ప్రశ్నించారు.

విద్యామంత్రి: తెలీదు

శ్రీ వేమయ్య: కనీసం ఆ పుస్తకాలను తెప్పించ డానికి కానీ, వాటి పునర్ముద్రణకు కానీ ప్రభుత్వం చర్య తీసుకున్నదా?

విద్యామంత్రి: అది కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన వ్యవహారం

వ్యవసాయ విషయంలో బాలవధకాలు పరిశీలనలో ఉన్నందున వైద్య - ఆరోగ్య శాఖల విలీనం వాయిదా పడిందని ఆరోగ్య మంత్రికి దూరు విద్యామంత్రి జవాబిచ్చారు,

వైద్యులు మంత్రిసానుల కొరత

ప్రస్తుతం లో రాష్ట్రానికి 200 మంది వైద్యులూ, 100 మంది మంత్రసానులూ అవసరమనీ ఈ కొంత తృతీయ ప్రణాళికాంతానికి తీరుతుందనీ అన్నారు,

ఆంధ్రప్రదేశ్ శాసనాల క్రోడీకరణం చురుకుగా సాగుతున్నదనీ దానిని త్వరలోనే ప్రభుత్వం విడుదల చేసి ప్రజలకు అందుబాటులో ఉంచనున్నదనీ అరిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలిపారు

శ్రీ తిమ్మయ్య పెటికి జవాబిస్తూ సాగర సంపల మంత్రి అదోని పరిపాలక సంస్థానికి సమగ్ర నీటి సరఫరా పథకానికి రు. 10 లక్షలు అప్పుగానూ రు 5 లక్షల పదివేలు అడ్వాన్సుగానూ ఇవ్వామన్నారు, ఈ పథకం పనే మార్చికి పూర్తిఅగల దని తెలిపారు,

వ్యవసాయ కూలీల జీవనసాయిని మెరుగు పరచడానికి వారి వేతనాల నిరయం జరిగిందనీ, భూములులేని వారికి భూములు పంచడం కూడా దానిలో ఒక భాగమనీ అన్నారు,

147 దంపుడు బియ్యం కేంద్రాలకు ప్రభుత్వ సహకారం లభించిందని లఘు పరిశ్రమల మంత్రి తెలిపారు.

గత సంవత్సరంలో మూడు లక్షమణుగుల దంపుడు బియ్యం విడుదల అయాయనీ, రు 27 వేలు రిటేటుగా ఇవ్వామనీ తెలిపారు.

చారిత్రక గాథలతో గేయ కావ్యాలు

భాషా విలయంలో మంత్రి శ్రీ నరసింగరావు ప్రసంగం

హైదరాబాద్, జులై 26

"రాజకీయ చైతన్యం దేశభక్తి ప్రదీపనం కంటె విద్యలో వేర్పే అంశాలు వేరేలేవు ఈ విషయంలో సాహిత్యం ముఖ్యంగా గేయ కవిత బహుప్రయోజనం సాధించింది ఈ రంగంలో కృషిచేసి వారు చారిత్రకాంశాలను ఇతివృత్తంగా గ్రహించి రచనలు వెలువరించడం ఉచితం" అని కృష్ణదేవరాయాంధ్ర భాషానిలయంలో జరిగిన "గేయకవితా గోష్ఠి" అధ్యక్షతవహించిన మంత్రి శ్రీ యం నరసింగరావు ఉపన్యసించారు

శ్రీమతి వాయిస్ కృష్ణకుమారి తమ ప్రసంగంలో గేయం పుటుపూర్వోత్తరాలను పరామర్శిస్తూ తలుగులో గేయ కవితకు ప్రముఖ స్థానం ఉన్నదన్నారు

శ్రీ బాలాంత్రపు రజనీకాంతరావు జూలూరి హనుమంతరావు, ముకురాల రామారెడ్డి తమ గేయాలు వినిపించారు

కార్యదర్శి శ్రీ పోతుకూచి సాంబశివరావు వందన సమర్పణ చేశారు

విజయలక్ష్మి పండిట్‌కు ఇండియాహౌస్ వీడ్కోలు

లండన్, జులై 26

పదవీ విరమణ చేస్తున్న లండన్‌లోని భారత హైకమీషనర్ శ్రీమతి విజయలక్ష్మి పండిట్‌కు నిన్నటి రోజున "ఇండియా హౌస్"లో వీడ్కోలు యివ్వడానికి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా 800 మంది అతిథులు హాజరయ్యారు.

బ్రిటిష్ విదేశాంగ శాఖామంత్రి లార్డ్ హైం, లార్డ్‌ఫ్రీమేన్ శ్రీ ఎడ్వర్డ్‌హీత్ ఈ సందర్భంగా హాజరైన ప్రముఖుల్లో వున్నారు.

పలువురు ప్రభుత్వోద్యోగులూ రాయబారి కార్యాలయాల వారు గూడా హాజరైనారని తెలుస్తున్నది.

శ్రీమతి విజయలక్ష్మి పండిట్ 6 సంవత్సరాలు హైకమిషనర్‌గా లండన్‌లో గడిపిన తర్వాత విశ్రాంతి తీసుకోదలచినందున పదవీ విరమణలో భారతదేశానికి తిరిగి వెళ్ళనున్నారు.

పంచాయతీ సమితులపై పరిషత్తుల ఆధిపత్యం

—:(o):—

ఆవసరమని బందరు సమ్మేళనంలో డాక్టర్ ఆర్.కె. వేపా సూచన

మచిలీపట్నం, జులై 26

"పంచాయతీ రాజ్య విధానం అమలు పరచినప్పటి నుంచీ, అధికార వ్యామోహాలవల గ్రామాలలో విబేధాలు, మొలకెత్తు తున్నాయి. కాలా చోట్ల పాత కలహాలే పెద్దవిగా మారాయి. వీటి నిర్మూలనకు మన ముఖ్య సిద్ధాంత ప్రయత్నం చెయ్యాలి"అని, కృష్ణాజిల్లా పరిషత్తు ప్రథమ సమ్మేళనానికి ప్రారంభోత్సవం చేస్తూ డా॥ వేపా (కృష్ణా జిల్లా కలెక్టరు) అన్నారు.

పంచాయతీ రాజ్య విధానంలోని వివిధ సమస్యలను చర్చించేందుకు, పరిషత్తు కార్యాలయంలో ఏర్పాటు చేయబడ్డ ఈ సమ్మేళనంలో, పరిషత్తుసభ్యులు, అధికారులు కాకుండా ప్రత్యేక ఆహ్వానితులు కూడా హాజరయ్యారు. శ్రీ శివరామ ప్రసాద్ అధ్యక్షత వహించారు

"దేశంలోని రాజకీయ పక్షాలన్నీ మన దేశము సౌభాగ్యవంతంగా నిర్మించబడాలనీ ఏకాభిప్రాయానికి వచ్చారు ఏ పార్టీకి చెందినా గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాన్ని పెంచాలనే ధ్యేయం ముఖ్యం అందువల్ల నేను యిక్కడ సమావేశమైన సమితుల అధ్యక్షులను కోరేదిమిటంటే, పర రాజకీయాల ప్రభావం ఈ సమితుల నిర్వహణలో కన్పించకుండా, ప్రతి పక్షాల వారితో సామరస్యం కలుగచేయాలి" అన్నారు డాక్టరు వేపా.

డా॥ వేపా ఇంకా యిలా అన్నారు "పరిపాలనా వ్యవస్థ మంచి పద్ధతితో సాగాలంటే, జిల్లా పరిషత్తు పంచాయతీ సమితులమీద "అజమాయషీ సంస్థగా వ్యవహరించడం అవసరం సమితుల నిర్ణయాల వల అన్యాయం జరిగిన వ్యక్తులు, కోర్టుల ద్వారాగాని, ప్రభుత్వం వలగాని, న్యాయం పంపాదించడం కష్టం"

"కొద్ది కాలంలో జిల్లా పరిషత్తులు ఎజండా లేకుండానే సమావేశాలు జరుపుకొనే పరిస్థితి ఏర్పడుతుంది 1963 నాటికి, ప్రభుత్వమువారి ఆదేశము ప్రకారం, దేశం యావత్తూ పంచాయితీ సమితుల పాలన క్రిందకు వస్తుంది

ఆదర్శ గ్రామం "అత్కూరు"

తరువాత పరిషత్తు అధ్యక్షులు జిల్లాలో ఆదర్శగ్రామంగా 1960-61లో ఎన్నిక చేయబడిన అత్కూరు (గన్నవరం పంచాయతీ సమితి)కు ప్రథమ బహుమతి రు. 250 - లు ఆ పంచాయితీ అధ్యక్షుడు శ్రీ అల్లూరి శ్రీమన్నారాయణకు అందజేశారు. రాష్ట్ర సాయిలో కూడా ఈ గ్రామం అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడంలో ద్వితీయ 'సానం' సంపాదించింది.

సభ్యుల చర్చా సంఘాలు

పరిషత్తు కార్యదర్శి శ్రీ బి రామలింగస్వామి పంచాయతీ రాజ్య పాలనలోని వివిధ సమస్యలపై చర్చలు సాగించేందుకు, 5 చర్చా సంఘాలను ఏర్పాటు చేశామనీ వాటికి శ్రీ యస్ ఆర్. వై. శివరామప్రసాద్ బహదూరు, వెల్లంకి విశ్వేశ్వర రావు, యస్ వి. ఆర్. జి నరసింహారావు డా॥వేపా(కలెక్టరు) డా॥ రాళ్ళపల్లి అచ్యుతరామయ్య నాయకులుగా ఎంపి, వేరువేరుగా చర్చలు సాగించి తమ వలహాలు సూచనలు సర్వసభ్య సమావేశంలో చర్చించి ఆమోదించబడేందుకు అందజేస్తారనీ, ప్రకటించారు.

ఈ సందర్భంలో, రాష్ట్రంలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలను మాట్లాడే చిత్రపటాలను, సమూనాలను, జిల్లా ప్రజాసంబంధాధికారి శ్రీ కె వి. భాస్కరరావు ఏర్పాటు చేశారు. (స్వ. వి)

ఇబ్రహీం పట్నంలో మహిళా శిబిరం

ఇబ్రహీంపట్నం, జులై 26

మెట్టుపల్లి పంచాయతీలోని ఇబ్రహీంపట్నం గ్రామములో ఈనెల శిక్షణ శిబిరం బాకు అధ్యక్షస్థాన విజయవంతముగా నడిచింది గ్రామ మహిళామండలి అధ్యక్షురాలు శ్రీమతి సువర్ణ శిక్షణా శిబిరాన్ని ప్రారంభించారు శ్రీ వెంకట రాజేశ్వరరావు మహిళల కార్యక్రమాలను గురించి ఉపన్యసించారు. శ్రీ రామకృష్ణారావు (బి డి ఓ) శిక్షణా శిబిరముల నెలకొల్పుటలో ముఖ్యోద్దేశములను గురించి విపులంగా చర్చించారు,

మెట్టుపల్లి బాలికా మాధ్యమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి భూపత్రమ్మ, శ్రీమతి నలిమాటి నిర్బంధ ప్రాథమిక విద్యా విధానము, కుటుంబిక పరిశ్రమలను గురించి ఉపన్యసించారు. పలువురు ప్రదర్శన, జరిగింది శ్రీమతి సుగుణాదేవి బి యస్ సి బహుమతి ప్రధానం చేశారు.

వాయిదా తీర్మానాల త్రోసివేత

(1 వ పేజి తరువాయి)

అవసరం వచ్చే అసాధారణ పరిస్థితిని సృష్టించటం జరిగినదని అన్నారు.

ఫీజు హెచ్చించినందుకు బదులుగా ఉపకార వేతనాలను కూడా విరివిగా ఇస్తామని విశ్వవిద్యాలయ అధికారులు చేసిన ప్రతిపాదనవల్ల ప్రయోజనం కూన్నమని, అందువల్ల అర్హులైన విద్యార్థులందరికీ న్యాయం జరుగుతుందనే హామీ లేదని అయన వ్యాఖ్యానించారు

ప్రభుత్వ అధికారులు, విశ్వవిద్యాలయ అధికారులు ఈనాడు వ్యవహరిస్తున్న ధోరణిని చూచి నట్టయితే మనం సోషలిస్టు లక్ష్యం వైపు శ్రేయో రాజ్యం వైపు పురోగమిస్తున్నామా అనే అనుమానం కలుగుతున్నదన్నారు.

శ్రీ పి రాజగోపాల నాయుడు మాటాడుతూ విద్యార్థుల ఉద్యమం వల కాంగ్రెస్ సోషలిజం నినాదాలలో నిజం బయటపడిందన్నారు బహుశా ఆ సోషలిజం విద్యాశాఖను పై తరగతికి చెందిన కొందరు అధ్యక్షులు వంతుల పిలల విలాసంగా మార్చే వ్యవస్థ ఏమోనని అయన అన్నారు.

విశ్వ విద్యాలయం తన ఆదాయాన్ని వృద్ధి పరచుకొనే మార్గాలను అన్వేషించుకోవాలని ప్రభుత్వం సలహా యిచ్చినది శ్రీ రాజగోపాలనాయుడు అనగానే అటు వంటి సలహా ఎమీ ఇవ్వలేదని విద్యా మంత్రి శ్రీ ఎస్ బి పి పట్టాభి రామారావు అన్నారు.

అప్పుడు సభాపతి ఈవిషయంలో ఏది నిజం ఏదిశాదో పిండికేట్ సభ్యుడైన శ్రీ గోపాలరావుఎక్బోటే స్పష్టీకరించవలగలరన్నారు.

వాయిదా తీర్మాన ప్రతిపాదకుడు లేవదీసిన అంశాలన్నిటినీ ప్రభుత్వమే స్పష్టీకరించటం సరియైన పద్ధతి అని ప్రతిపక్ష నాయకుడు శ్రీసుందరయ్య, శ్రీ ఎం వల్లరాజు, శ్రీ కల్లూరు సుబ్బారావు, శ్రీ వెంగళ్రాయనాయుడు అన్నారు

తీర్మానాలను అనుమతించటమా వదా అనే విషయం నిరయించే ముందు వాస్తవ విషయాలను తెలుసుకోవటం అవసరమంటూ సభాపతి శ్రీ గోపాలరావు ఎక్బోటెను అవలు విషయమేమిటో తెలుపవలసినదిగా కోరారు. సభాపతి సూచనను విద్యామంత్రికూడా అంగీకరించారు. దానివల ఏవరిసిటులో విశ్వవిద్యాలయం ఫీజులు పెంచాలన్న నిరయాన్ని గైకొన్నదో సభకు తెలియగలదని అన్నారు,

ఫీజు హెచ్చింపు కారణాల వివరణ

అప్పుడు శ్రీ ఎక్బోటే మాటాడుతూ ఫీజులు హెచ్చించాలన్న నిర్ణయాన్ని ఎంతో అయిష్టతతోను, జంకుతోను గైకొనటం జరిగిందన్నారు, ఈ ప్రవర్తనంలోకి రాజకీయాలను దిగుమతి చేయరాదని విజ్ఞప్తిచేస్తూ శ్రీ ఎక్బోటే విద్యార్థుల సమ్మె సమయంలో తరగతులలో ఉండిపోయిన అధిక సంఖ్యాకులను బయటికి రప్పించటానికి బలప్రయోగం జరగటం, తత్ఫలితంగా ఆస్తి నష్టం సంభవించటం చూస్తే తమకు బాధ కలిగినదన్నారు. దీనివల్ల విద్యార్థులకే హాని కలిగినదన్నారు.

దుర్వ్యయం జరగటంలేదు

ఉస్మానియా విశ్వ విద్యాలయం వ్యర్థపు ఖర్చు బాలా జరుగుతున్నదని పదేపదే చేయబడే ఆరోపణలను గురించి ప్రస్తావిస్తూ శ్రీ ఎక్బోటే అటువంటిదేమీ లేదన్నారు,

పొదుపు చర్యలను, ఆదాయాభివృద్ధి మార్గాలను సూచించటానికి విశ్వవిద్యాలయం అరిక మంత్రిత్వ శాఖ కార్యదర్శి అధ్యక్షతన ఒక సంఘాన్ని నియమించినదని అయన అన్నారు,

ఏకైక మార్గం

పోస్టు గ్రాడ్యుయేట్, సాంకేతిక విద్యారంగంలో విశ్వవిద్యాలయం సహజాభి వృద్ధిని సాధించాలంటే ఫీజులు హెచ్చించటమే ఏకైక మార్గమని ఆ సంఘం అభిప్రాయ పడినదని అయన చెప్పారు. సంఘం చేసిన ఈ సిఫార్సును 150 మంది సభ్యులుకల సెనేట్, సిండికేట్ ఏకగ్రీవంగా ఆమోదించాయని అయన అన్నారు,

విశ్వవిద్యాలయాలకు సహాయం అందజేయటంలో విశ్వ విద్యాలయాల విరాళాల సంఘం పక్షపాతబుద్ధితో వ్యవహరిస్తున్నదని శ్రీ ఎక్బోటే విమర్శించారు, సిబ్బందికి విరాళాల సంఘం నిర్ణయించిన స్కేళ్ళను అమలు పరచటానికి తామిచ్చే విరాళాన్ని సంఘం కొన్ని విశ్వ విద్యాలయాలకు 50 శాతం ఇస్తుండగా ఉస్మానియాకు మాత్రం 20 శాతమే ఇస్తున్నదని అన్నారు,

కోయంబత్తూర్, జులై 26

వెలవరాయ్ అన్నామలై ప్రాంతంలో కుంభవృష్టి పడుతున్నటు వార్తలు వస్తున్నాయి.

జనవాణి

ఆయుర్వేద కళాశాల మంత్రుల ప్రమేయం

అయ్యా!

18-7-61 వ తేదీన "హైదరాబాద్ నగరంలోని ఆయుర్వేద కళాశాల పరిస్థితి" యన్నలేఖను మీ పత్రికలో చదివిన యనంతరము నాకు అమితమైన ఆశ్చర్యము కలిగినది. అందులో వారు మంత్రుల మధ్యన జరిగిన ఈ ఆయుర్వేదము ఏవిధముగా నలుగుతున్నదో వివరించలేదు. అది ఏమనగా :—ఇన్నాళ్ళుగా పి వి జి. రాజుగారు కుడ ఆయుర్వేదం ఉండవలనని అనుమండెడివారు. కాని కేంద్ర ఆరోగ్యమంత్రి కర్మార్కర్ పై అభిప్రాయమునకు భిన్నముగా ప్రవరించుచుండిరి. అనగా వారి అభిప్రాయము ఇంటిగ్రేటెడ్‌గా యుండవలనని.

మొన్న జూన్ 2 వ

శాసనసభలో ప్రశ్నోత్తరాలు

హైదరాబాదు, జులై 26

ఇవాళ్టి శాసనసభ సమావేశం లో ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ సుందరయ్య ఇలా అన్నారు.

శ్రీ సుందరయ్య: అల్లరులు ఎంత వరకు సరియైనవి. ఎవరు బాధ్యులు అనేవి నేనేం చెప్పను అలా అయిదా తీర్మానం అవసరం లేదంటే మటుకు అవసరం లేదు ప్రభుత్వంచెప్పాలి తరువాత అనుమతించడమా లేదా మీరు నిర్ణయించాలి మంత్రిగారు ఎక్కోటిగారలు చెప్పిన దానికి సమాధానం ఇవ్వాలంటే మీరు అవకాశం ఇస్తారని నాకు తెలుసు. కాని రెండు గంటలు వ్యవధి మాత్రమే వుంది.

సభాపతి: కానీయండి మీరు చెప్పవచ్చు.

శ్రీ సుందరయ్య: ప్రభుత్వం వారు ఇస్తున్న 68ల కాకుండా ఇంకా హెచ్చుగా ఇచ్చి ఉంటే జీతాలు పెంచనవసరం ఉండేది కాదు విశ్వ విద్యాలయ ఉపాధ్యక్షులు బహిరంగంగా చెప్పారు, కాదనలేదు

ముఖ్య మంత్రి: నేను ఉపాధ్యక్షుతో మాట్లాడాను ఆ విధంగా అన లేదు.

శ్రీ సుందరయ్య: నేను చదివే తెలుగు ఇంగ్లీషు పత్రికలన్నింటిలో అలాగే వచ్చింది. మరి ఉరూలో ఏమైనా వేరే వార్త వచ్చిందేమో నాకు తెలియదు.

ఆ తరువాత విద్యా మంత్రిగారు ఒక ప్రకటన చేస్తూ విశ్వ విద్యాలయానికి ఇచ్చిన గ్రాంటుతో సరుకోవాలన్నారు. ఇంకా హెచ్చుగా ఇచ్చేది లేదు ఇప్పటికే హెచ్చుగా ఇస్తున్నామని చెప్పారు.

విశ్వ విద్యాలయం నడవడానికి అవసరమైన ఖర్చువంతాప్రభుత్వమే భరించే బాధ్యత వహించి బాక్ గ్రాంటును 68ల నుంచి 70 లక్షలకో పెంచకూడదా! ఏదో కొద్దిగా కావల పిన హెచ్చు మొత్తాన్ని ప్రభుత్వమే ఇచ్చి ఈ గొడవ లేకుండా చేయకూడదా అని కొందరు భావిస్తున్నారు

విశ్వ విద్యాలయంలో పొదుపు కోసం చేసిన సంధానికి ప్రభుత్వ ఆర్థిక కార్యదర్శి అధ్యక్షుడు. అలాంటప్పుడు ఆ సంఘం నిర్ణయంతో ప్రభుత్వానికి సంబంధం లేదనడం సరికాదు.

ఇంకా పొదుపుకోసం తగు సూచనలు ఎందుకు చేయలేదు. అసలు విశ్వ విద్యాలయ ఆర్థిక పరిస్థితి ఏమిటని, ప్రభుత్వం తమ ఆర్థిక కార్యదర్శిని ఎందుకు ప్రశ్నించలేదు? ఈ విధంగా ఈ జీతాల హెచ్చింపు నిర్ణయానికి ప్రభుత్వానికి తద్వారా మనకు దీనితో సంబంధం వుంది.

విశ్వ విద్యాలయ పొదుపు సంఘం విచారణ ప్రకారం ఖర్చులో ఇంకా పొదుపు అవకాశంలేదని, ప్రభుత్వం అదనంగా సహాయం చేయక పోతే జీతాలు పెంచడమే మారమని విశ్వ విద్యాలయం చెబుతున్నప్పుడు, ప్రస్తుతం ఏర్పడిన దుస్థితికి బాధ్యత ప్రభుత్వానిదేనని చెప్పాలి.

ఒకవేళ ఆదాయాన్ని పై వినియోగం కావడం లేదని విమర్శ జరుగుతున్నప్పుడు పై అదనంగా హెచ్చుగానే ఖర్చు చేస్తున్నామని కనీసం మంత్రి ప్రభుత్వం చెప్పకూడదు. విద్య రాను రాను ఉచితంగా అందరికీ లభ్యంకావాలని విద్యావేత్తలుగా మీరు అంగీకరిస్తారా లేదా? అంగీకరిస్తే, హెచ్చు సహాయం కోరే బదులు విద్యా ఖర్చులను ఎందుకు హెచ్చించాలి.

ఏ విద్యార్థినీ కేవలం ఫీజు చెలించుకోలేని కారణంపై ప్రవేశం నిరాకరించమని ఎక్కోటిగారి హామీ గూర్చి ప్రస్తావిస్తూ శ్రీ సుందరయ్య ఇలా అన్నారు. ప్రతి విద్యార్థి చేత అర్జీ పెట్టించగలను. హామీని ఎలా అమలు చేస్తారో చూడాలి. అలాంటి హామీ ప్రభుత్వం ఏమైనా ఇచ్చిందా అందుకు డబ్బు ఎక్కడి నుంచి వస్తుంది? డబ్బు ఉంటే అది జీతాలు హెచ్చించ కుండా దింపడానికే వినియోగించరాదా? అన్నారు.

సుందరయ్య ప్రసంగిస్తూండగా ముఖ్య మంత్రి లేచి, విద్యార్థులు వమ్మె విరమిస్తూ ఒడంబడికపై సంతకాలు చేస్తున్నారని సభవారికి కలియ జేశారు.

విరామ తీర్మానానికి అనుమతి ఇవ్వనని సభాపతి ప్రకటించారు.

రాజస్థాన్ కాలువ ప్రాజెక్టుకు కేంద్రం విరాళం

న్యూఢిల్లీ, జులై 26

1961-62 వ సంవత్సరంలో రాజస్థాన్ కాలువ ప్రాజెక్టుపై ఖర్చు భరించడానికై రాజస్థాన్ ప్రభుత్వానికి భారత ప్రభుత్వం రూ 175 00 000/ ల అప్పు మంజూరుచేసింది.

ఈ ప్రాజెక్టు కొరకై రాజస్థాన్ ప్రభుత్వానికి 1961-62 సంవత్సరానికి గాను ఇచ్చిన అప్పు కలుపుకొని 1957.58 నుండి కేంద్ర ప్రభుత్వం మొత్తం రూ. 14 70,00 000/-ల వరకు అప్పు మంజూరు చేయడం జరిగింది.

ద్విసభ్య నియోజక వర్గాల విభజన

—:(o):—

ఎన్నికల కమీషను ప్రతిపాదనలో కొన్ని మార్పులు

హైదరాబాదు, జులై 26

ఆంధ్ర ప్రదేశ్‌లోని ద్విసభ్య నియోజక వర్గాల రద్దుకు సంబంధించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గెజెటు 1961 మే 12వ తేది సంచికలలో ప్రకటించబడిన తన ప్రతిపాదనలపై ప్రజలనుంచి వచ్చిన సూచనలను, అభ్యంతరాలను పరిశీలించడానికి ఎన్నికల కమీషను యీ నెల 21, 22 వ తేదీలలో హైదరాబాదులో సమావేశమైంది. వివిధ సూచనలనూ, అభ్యంతరాలను పరిశీలించిన మీదట కమీషను తాను ప్రకటించిన ప్రతిపాదనలో దిగువ పేర్కొన్న మార్పులు చేసింది:-

లోకసభ నియోజక వర్గాలు

24 గద్వాల 24-ఎ మహబూబ్ నగరం (ఎస్. సి.)

లోగడ గద్వాల లోకసభ నియోజక వర్గంలో చేర్చిన మహబూబ్‌నగరం తాలూకాలోని కోయలకొండ సర్కిల్; మక్తల్ తాలూకాలోని ధన్వాడ్ సర్కిల్, కొడంగల్ తాలూకాలు ఇప్పుడు మహబూబ్ నగరం లోకసభ నియోజక వర్గంలో చేర్చబడినాయి

ఇదివరలో మహబూబ్ నగరం లోకసభ నియోజక వరంలో చేర్చబడిన కొల్లాపూర్ తాలూకా, తిమ్మాజీపేట సర్కిల్‌మినహా నాగర్‌కర్నూలు తాలూకా ఇప్పుడు గద్వాల లోకసభ నియోజక వర్గానికి మార్చబడినాయి.

శాసనసభా నియోజక వర్గాలు

6 పాతపట్నం 6 ఎ. కొత్తూరు (ఎస్. సి.)

లోగడ కొత్తూరు శాసనసభా నియోజక వర్గంలో చేర్చిన ధర్మలక్ష్మీపురం ఫిర్కాలోని యీ క్రింద పేర్కొన్న గ్రామాలు ఇప్పుడు పాతపట్నం శాసనసభా నియోజకవర్గంలో చేర్చబడినాయి.

1, ధర్మలక్ష్మీపురం, 2. నాతల 3 మహాసింగి, 4. మెడిలాకొత్తూరు 5. రేగులపాడు, 6 పెదలంబ, 7 ముగువురం, 8. నారాయణపురం, 9. కిన్నయ్యపేట, 10 కూర్మనపేట, 11. గోపాలపురం, 12 తంప, 13. కొమ్ముకొత్తూరు, 14. గోవర్ధనపురం, 15. పబ, 16 అన్నువురం, 17. చినలంబ, 18 చినగజ్జవాడ, 19. అర్లి 20. పురుపోత్తగారు.

17 చీపురుపల్లి 17-ఎ పొందూరు (ఎస్. సి.)

చీపురుపల్లి శాసనసభా నియోజక వర్గంలోచేర్చిన కర్లంపిర్కా ఇప్పుడు పొందూరు శాసనసభా నియోజక వర్గంలో చేర్చబడినది. ఇదివరలో పొందూరు శాసనసభా నియోజక వర్గంలో చేర్చిన జి. సింగడం ఫిర్కా (దిగువ గ్రామాలు మినహా) ఇప్పుడు చీపురుపల్లి శాసనసభా నియోజక వర్గానికి మార్చబడినది.

1. ఆనందపురం, 2. అబోతులపేట, 2. సంతవురితి, 4. సీతారామపురం, 5. జగన్నాథపురం, (దవస్థలం శివారు) 6, నిదం, 7, మధుప 8 బెటుపాదిలం, 9. వెలగడ, 10 కొవ్వరం, 11. మలకం, 12. దేవరవలస, 13. పెడయాలవ, 14 గంగన్ దొరపాలెం, 15. పెనసం, 16 తనకల దగ్గివలస, 17 పాలకందియం, 18 మెటవలస,

(రిజర్వుడు నియోజక వర్గంగా లోగడ ప్రకటించబడిన చీపురుపల్లి ఇప్పుడు జనరల్ నియోజకవర్గంగా మార్చబడినది. పొందూరురిజర్వుడు నియోజకవర్గంగా ఉంటుంది.)

63. పాలకల్లు 63. ఎ అచంట (ఎస్. సి.)

ఇప్పటివరకు పాలకొల్లు శాసనసభా నియోజక వర్గంలో చేరివున్న పాలకొల్లు ఫిర్కాలోని, యీ క్రింది గ్రామాలు ఇప్పుడు అచంట శాసనసభా నియోజక వరంలో చేర్చబడినాయి. 1. ఎస్ చిక్కాలు, 2 వలమూరు, 3. బలిపాడు, 4 దొగ్గులూరు 5 లంకలకుదెం

79. అవనిగడ్డ 79.ఎ నిడుమోలు

పోతర్లంక గ్రామం, అవనిగడ్డ నుంచి నడుమోలు శాసనసభా నియోజకవరంకు మార్చబడినది.

112. పొదలకూరు 112. ఎ. వెంకటగిరి (ఎస్. సి.)

రాపూరు ఫిర్కాకు బదులుగా సైదాపురం ఫిర్కా వెంకటగిరి శాసనసభా నియోజక వర్గంలో చేర్చబడినది పొదలకూరు శాసనసభా నియోజక వర్గం పేరు రాపూరు శాసనసభా నియోజక వర్గంగా మార్చ బడినది

186. జూబ్లీహిల్స్ 176 ఎ. తూర్పు హైదరాబాదు ఎస్, సి.

ఇంతకుముందు తూర్పు హైదరాబాద్ శాసనసభా నియోజకవర్గంలో చేర్చిన హైదరాబాదు ఫిర్చిమ తాలూకాలోని పమాబాదు సర్కిల్ (ముప్పింతల, పలమూల్, పెదుతూప్ర, గండిగూడ మాన్సీమియాగూడా, షహర్ కలన్ మదనపలి గ్రామాలు మినహా) హైదరాబాదు తూర్పు తాలూకాలోని హాయత్‌నగర్ సర్కిల్ ఇప్పుడు జూబిలీహిల్స్ శాసనసభా నియోజక వరంలో చేర్చబడినాయి. లోగడ జూబిలీ హిల్స్ శాసనసభా నియోజక వరంలో చేర్చిన మెర్చల్ తాలూకాలోని యాన్నూల్ సర్కిల్ ఇప్పుడు తూర్పు హైదరాబాదు శాసనసభా నియోజక వర్గంలో కలపబడినది,

200 కామారెడ్డి. 200 ఏ. ఎల్లారెడ్డి (ఎస్. సి.)

సదాశివనగర్ సర్కిల్ పూర్తిగా కాక ఆ సర్కిల్ లో వి యీ క్రింద పేర్కొన్న గ్రామాలు, కామారెడ్డి తాలూకాలోని కామారెడ్డిసర్కిల్ కామారెడ్డి శాసనసభా నియోజక వర్గంలోంచి విడదీసి ఎల్లారెడ్డి శాసనసభా నియోజక వర్గంలో చేర్చ బడినాయి.

1. సదాశివనగర్ సర్కిల్

1. సదాశివనగర్, 2. తిర్మన్‌పలి 3 అమర్లబండ, 4. మొఘజీపాడ, 5 జనగాం, 6. లింగింపల్లి, 7 భూమ్‌పల్లి, 8. కమ్మజీపాడి, 9. తిమ్మజీపాడ 10 ఢగే, 11. కల్వదల్, 12 తుక్కోజీపాడి, 13. పద్మాజీపాడి, 14, మొదేగాం.

2. కామారెడ్డి సర్కిల్

1. కుప్పియాల్, 2, కాళోజీపాడి, 3 పంగోజీపాడి, 4. కనపల్, 5 బ్రాహ్మణపల్లి, 6 బందూపూర్, 7. దేమిబుజ్జుగ్, 8. దేవాయ్‌పల్లి, 9. కృష్ణాజీపాడి, 10. ఎర్రపహాడ్, 11. తాడ్వాయ్. 12.లింగాపూర్, 13 దేవిఖుద్, 14. బ్రాహ్మణీపాడి, 15 నందిపాడ్, 16 ఎంద్రియాల్, 17.అబ్దుల్లా నగర్, 18. ఎల్లారెడ్డి, 19. తెక్రియాల్.

మిగతా నియోజక వర్గాలకు సంబంధించి తాను చేసిన ప్రతిపాదనలన్నింటిని కమీషను ఖాయపరిచింది.

వరదబాధితులకు గృహవసతి

—:(o):—

రు.2లక్షలు విరాళం ఇవ్వటానికి మిల్లు యజమానుల సంసిద్ధత

బొంబాయి, జులై 26

మహారాష్ట్రప్రభుత్వం కనుక పూనా వరద బాధితులకు భవనాలు నిర్మించేందుకు ఉదితంగా స్థలాన్ని సహాయంచేస్తే బొంబాయి మిల్లుయజమానుల సంఘం రు. 2 లక్షల విరాళమివ్వడానికి అంగీకరించింది.

సన్నకారు బటల దుకాణదార్లకు ఒకలక్ష రూపాయల నగదును, ఒక లక్ష రూపాయలు విలువగల బట్టను రుణంగాను ఇవ్వడానికి కూడా అంగీకరించారు. ఈ సన్నకారు వర్తకులంతా వరదలవల్ల నష్టపడ్డారు.

కెన్నెడీ అయూబ్ సంయుక్త ప్రకటనలో కాశ్మీర్ ప్రస్తక్తి

నేషనలిస్టు ఫ్రంట్ నిరసన

హైదరాబాద్, జులై 26

శ్రీ యం యం. హషిం అధ్యక్షతన జరిగిన ఆంధ్రప్రదేశ్ నేషనలిస్ కాశ్మీర్ ఫ్రంట్ సమావేశంలో కెన్నెడీ అయూబ్‌ల సంయుక్త ప్రకటనలకు నిరసన తెలిపారు.

జాతీయ సమైక్యతలో భారత ప్రభుత్వానికి ముస్లింలు పూర్తిమద్దతుగా నిలుస్తారని ఈ సమావేశంలో తీర్మానం చేశారు.

ట్యునీషియాపై దారుణంగా బాంబుల వర్షం కురిపించిన ఫ్రాన్స్ చర్యను ఖండిస్తూ ట్యునీషియా ప్రజలకు తమ సానుభూతిని తెలుపుతూ మరొక తీర్మానం చేశారు.

సికింద్రాబాద్ నియోజక వర్గాలు

జులై 31లోగా అభ్యంతరాలు తెలుపుకోవాలి

హైదరాబాద్, జులై 26

ప్రభుత్వమానవలపై సికింద్రాబాద్ పట్టణ కాంటోన్మెంటునియోజకవరాలకు సంబంధించిన ఓటరు జాబితాలలో చేర్పులు మార్పులు చేయటం జరిగింది. ఈ క్రింది కేంద్రాలలో యీ జాబితాలను పరిశీలించుకోవచ్చు.

హైదరాబాద్ పరిపాలక సంఘం సికింద్రాబాద్‌శాఖ (150, నెహ్రూ నగర్,) కుమ్మర్‌గూడా మునిసిపల్ ఆస్పత్రి కాంటోన్మెంటు ఆఫీసు పరేడ్‌పబ్లిక్‌రోడ్డు కాంటోన్మెంటు ఆస్పత్రి, బొలారం. ఈ పై కేంద్రాలలో తమ తమ పేరు ఓటర్ జాబితాలలో ఉన్నవో లేదో పరిశీలించుకొని అభ్యంతరాలేమైనా ఉన్నట్లయితే జులై 31లోగా తెలియచేయాలి. సికింద్రాబాద్. నెహ్రూనగర్‌లోని ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్‌అధికారి కార్యాలయంలో వీటికి సంబంధించిన దరఖాస్తు పత్రాలు లభిస్తాయి.

నారాయణపురంలో 11వ తరగతి

నల్గొండ, జులై 26

నల్గొండజిల్లాలోనివారాయణపూర్ పాఠశాలలో 11 వ తరగతికి ఆంధ్ర ప్రదేశ్ లఘు పరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ ప్రారంభోత్సవం చేశారు. దీనికి శ్రీ కె. రామకృష్ణారెడ్డి అధ్యక్షతవహించారు.

గ్రామ పంచాయతీ అధ్యక్షుడు శ్రీ వి. రామశంకర్‌మంత్రికి స్వాగత మిచ్చారు.

సాంద్ర పథకంవల్ల రాలుబడిపెరుగుదల

నెల్లూరు, జులై 26

రాబి, ఖరీఫ్ పంటలలో సాంద్ర వ్యవసాయ పథకాన్ని రెండు గ్రామాలలో అమలు పరచినందువల్ల 960, 550 పౌనుల అధికరాలుబడి జరిగిందని జిలా వ్యవసాయాధికారి పరిచిన వివేదికలో పేర్కొన్నారు.

వెంకటచలం పంచాయతీ సమితిలోని తాటిపత్రి పాలెంలో ఖరీఫ్ పంటకూ, చెజెర్ల పంచాయతీ సమితిలోని అనంత సాగరంలో రాబికి ఈ సుభకాన్ని అమలు జరిపారు.

పికిందరాబాదు, జులై 26

మేయరు శ్రీ వీరవరాజ్ దుకాణ్ కమీషనరు శ్రీ లోకనాథంతోపాటు కుమ్మర్‌గుడ, శివాజీ నగర్‌కు వెళ్ళి పజల కష్టనష్టాలను విచారించారు.

స్వతంత్ర పార్టీ వార్షికోత్సవం

ఆగస్టు 1 తేది సభలు జరపాలని విజ్ఞప్తి

విజయవాడ, జులై 26

స్వతంత్ర పార్టీ ద్వితీయ వార్షికోత్సవం బాలగంగాధర తిలక్ వరంతి దినము అగస్టు 1 తేదిన కలిసివచ్చాయి ఆ నాడు రాష్ట్ర మంతటా సభలు ఊరేగింపులు జరప వలసిందిగా అధీన సంఘాలకు విజ్ఞప్తి చేస్తూ పార్టీ కార్యదర్శి శ్రీ తేళ్ళ కృష్ణమ్మ ఒక ప్రకటన గావించారు.

తాటిబెల్లం పరిశ్రమ

ఆర్థికస్థితిగతుల పరిశీలన

హైదరాబాదు జులై 26

అరిక భారత రిజర్వు బ్యాంకు అధికారులు ఆంధ్రలో పర్యటన జరిపి నిడదవోలు ప్రాంతంలో తాటిబెలం పరిశ్రమ ఆర్థిక స్థితిగతులను పరిశీలించారు.

పర్యటనకు ముందు సహకార సంఘాల రిజిస్ట్రారు శ్రీ జి చంద్రశేఖరం ఖాదీ గ్రామోద్యోగ సంఘ కార్యదర్శి శ్రీ టి. సాంబయ్య చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ యం వి రాజగోపాల్‌లతో వీరు చర్చలు జరిపారు.

ఆయుర్వేదాచార్యుని అభినందనసభ

హైదరాబాదు, జులై 26

పన్నెండవయస్సులోని ఉన్నత ఆయుర్వేద పట్టమైన "ఆయుర్వేదాచార్య" పరీక్షలో ఉత్తీర్ణుడైన శ్రీ ఇంద్రదేవశాస్త్రిని అభినందించేందుకు భారత వైద్యమండలి కార్యాలయంలో నిన్న సభ జరిగింది ఢిల్లీలోని ఆయుర్వేద విద్యాపీఠం వారు నిర్వహించిన ఈ పరీక్షలో శ్రీ ఇంద్రదేవశాస్త్రి ప్రథములుగా ఉత్తీర్ణులై స్వర్ణపతకం పొందారు.

స్వర్ణ దేవాలయంలో తారాసింగ్ దీక్ష

పంజాబ్ ముఖ్య మంత్రి నిరసన

చండీఘర్, జులై 26

సిక్కుల పవిత్ర స్వర్ణాలయంలో మాస్టర్ తారాసింగ్ పంజాబీసుబా కోసం నిరాహార దీక్ష ప్రారంభించనుంటుకు ముఖ్య మంత్రి కైరాన్ విమర్శించారు. నిరాహార దీక్షను ఆత్మ హత్యాప్రయత్నం క్రింద జమకట్టటం జరగ గలదని గూడా బారవార్తారు. తారాసింగ్ మరణాన్ని ప్రోత్సహించుతున్న కొందరి అనుచుల చర్యలను వారు విమర్శించారు.

పారిశ్రామికాభివృద్ధికి ఖనిజ సంపద వినియోగం

రాష్ట్ర ప్రభుత్వానికి శ్రీనివాసరావు విజ్ఞప్తి

హైదరాబాదు, జులై 26

రాష్ట్రంలో అపారంగా లభ్యమయ్యే ఖనిజ సంపదను వినియోగించుకొని రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చెందించమని శ్రీ ఎస్. శ్రీనివాసరావు (కాం) గవర్నర్ అభినందన తీర్మానంపై ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

కేంద్రం అధ్వర్యంలో నిర్వహించబడే పరిశ్రమలను ఆంధ్రప్రదేశ్‌లో కూడా స్థాపించమని మన మంత్రులు కేంద్రంపై వత్తిడితీసుకు రావాలన్నారు.

పెదపెద్దముత్తాలను అనుపత్రులు ఆధునిక ఔషదులపైన వ్యయపర్చేకంటే "యోగాసనాలు" ద్వారా వ్యాధి నిరోధక చర్యలను తీసుకోవడం మంచిదని అన్నారు.

ప్రభుత్వ శాఖలలో విపరీతంగా పెరుగుతున్న లంచగొండితనాన్ని శ్రీ ఎస్. శ్రీనివాసరావు నిశితంగా విమర్శించారు.

రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి సంతృప్తికరంగా లేదని శ్రీ రాజగోపాలనాయుడు (స్వతంత్ర) అన్నారు 1951 ఒప్పందాన్ని రద్దు చేసి లక్ష్య సాధనకు గుల్జారీలాల్ నందాన్ని కేంద్రం నియమించిందన్నారు. రాష్ట్రంలోని రైతు శ్రేయస్సాధన నిమిత్తం పరిహాదుల సర్వేవట్టాన్ని సవరించాలని కోరారు. అనుసంధాన శాఖల పరిరక్షణకై గ్రామాధికారులు ఆందోళన చేస్తున్నారన్నారు. సహకార సేద్యంవిఫలమైందనిఈ విషయంలో కాంగ్రెస్ ఎందుకు మంకుపట్టు పట్టుతున్నదో తనకు అర్థం కావటం లేదని అన్నారు.

శ్రీ ఎస్ నారాయణ, శ్రీ జి అనందరావులు కూడా ప్రసంగించారు. అనంతరం సభ మరునాటికి వాయిదా పడింది.

విదేశాలలో మహిళలకు ద్వారకాశాలు

—:(o):—

యునెస్కో సంస్థ సహాయం

హైదరాబాదు, జులై 26

ఏ అంతర్జాతీయ సంస్థకూ అనుబంధం కాని ప్రభుత్వేతర మహిళా సంఘాలు అంతర్జాతీయ విద్యా వైజ్ఞానిక సాంస్కృతిక సంస్థ ద్వారా విద్య నభ్యసించే నిమిత్తం తమ ప్రతినిధులను ప్రపంచం నలుమూలలకూ పంపవచ్చును

ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ డైరెక్టరు, రాష్ట్రంలోని జిల్లా విద్యాశాఖాధికార్లనుంచి పూర్తి వివరములు పొందవచ్చును.

దరఖాస్తులు పంపుకొనేందుకు ఆగస్టు, 8 ఆఖరు తేదీ. జిల్లా విద్యాధికారుల ద్వారా పంపదలచినట్లయితే 5వ తేదీకల్లా ఆయాజిలా అధికార్లకు దరఖాస్తులు సమర్పించు కోవాలి రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు. 15 కు ఈ దరఖాస్తులను పరిశీలించిన మీదట పెపెంబరులో పారిస్‌కు పంపుతారు

పారిశ్రామికాభివృద్ధికి నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రంబుణం

1961-62 సంవత్సరానికి రు.250,00,000

హైదరాబాదు, జులై 26

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణం నిమిత్తం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి 1961 62 సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం రు 25 00,000 బుణాన్ని మంజూరు చేసింది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణం నిమిత్తం 1955 56 నుంచి ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం నుంచి ముట్టిన బుణాల మొత్తం రు 36,57,00,000

స్వాతంత్ర్య దినోత్సవ పెరేడు

హైదరాబాద్, జులై 26

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సికిందరాబాదులోని పెరేడు మైదానంలో 1961 ఆగస్టు 15 వ తేదీన ఉదయం 6 గంటలకు జరిగే పెరేడులో సైనిక దళాలు ఎన్ సి సి కేడెట్లు, సివిల్ పోలీసులు ఫైర్ బ్రిగేడ్లు పాల్గొంటాయి.

పార్టీప్రయోజనాల కోసం ప్రభుత్వధనం

(1 వ పేజీ తరువాయి)

పంచాయితీ ఎన్నికలలో అభ్యర్థులను ఎత్తుకు పోవడం మొదలైన అరాజక చర్యలను అరికట్టకపోతే ప్రజాస్వామ్యానికి పుడుల్లో సంధి కొడుతుందని హెచ్చరించారు గ్రామ పంచాయితీలలో దామాషా ప్రాతినిధ్యం ఉండాలన్నారు శ్రీ రెడ్డి.

వ్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా నచివాలయ భవనాలను బీరం పేటలో నెలకొల్పాలనే ప్రభుత్వ సంకల్పాన్ని సభ్యుడు విమర్శించాడు.

వ్యవసాయోత్పత్తిని పెంచడానికి రైతులకు ప్రోత్సాహమివ్వాలన్నారు శ్రీ రెడ్డి

ప్రభుత్వ జోక్యం

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ గురవారెడి ప్రసంగిస్తూ, దైనందినపరిపాలన నిర్వహణలో ప్రభుత్వ జోక్యాన్ని విమర్శించారు రాబోయే ఎన్నికల దృష్ట్యా, ప్రభుత్వం అధికారులను బదిలీలు చేయడం ఆరంభించిందన్నారు.

విద్యుత్ విసరణ పథకాలో మెట్ట ప్రాంతాలకు ప్రాముఖ్యం ఇవ్వాలని శ్రీమతి కె రామనుబ్బమ్మ అన్నారు.

శ్రీ పి రామమూర్తి (స్వతంత్ర) మాటాడుతూ విధాన పరిషత్తు సభ్యుడైన శ్రీ ఎ. యల్. నారాయణ ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడుగా నియమించబడినందుకు అభినందించారు. ఆంధ్ర శ్రీ వెంకటేశ్వర్ విశ్వవిద్యాలయాలలో సాయంకాలపు తరగతులను ఏర్పాటు చేయాలని కూడా సూచించారు. ఆంధ్ర రచయితల మేదాశక్తిని ప్రభుత్వం సద్వినియోగం చేసుకొని సాంకేతిక శాస్త్రీయ గ్రంథాలను తెలుగులోకి అనువదించేట్లు చేయాలన్నారు. విద్యార్థులను ఎన్నికలలో ఉపయోగించకుండా ఉండేందుకు అన్ని రాజకీయ పక్షాలు ఒప్పందంకుదుర్చుకోవాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీ యం. పి. శాస్త్రి

ప్రభుత్వ తప్పిదాలను కప్పిపుచ్చటంలో గవర్నరు తన ప్రసంగంలో మంచి బాతుర్యాన్ని కనబరచారని స్వతంత్ర వార్తా సభ్యుడు శ్రీ యం. పి. శాస్త్రి విమర్శించారు.

1857-59 ఆడిట్ రిపోర్టులో ప్రభుత్వ కంపెనీ నిధులను ప్రభుత్వ పక్షం తన స్వప్రయోజనాలకు వాడుకొన్నట్లు ఉన్నదనీ ఇలాంటి వ్యవహారాలు ఇప్పటికి జరుగుతూనే ఉండవచ్చనీ, ఇవన్నీ మరో 3 ఏండు గడిచిన తరువాత కాని బయటపడవని అన్నారు.

కొందరు మంత్రులపై అరోపణలను విచారించేందుకు కొంతకాలం క్రితం మంత్రి మండలి ఉపసంఘం ఒకటి ఏర్పడినట్లు తెలుస్తున్నదని, శ్రీ శాస్త్రి అన్నారు. ప్రభుత్వ పక్షులే యీ అరోపణలు చేసినా వీటిని కేవలం పార్టీ వ్యవహారాలుగా భావించడం జరిగిందన్నారు. ఇప్పుడు ఎన్నికల దృష్ట్యా, ప్రభుత్వ పక్షంలోని అన్ని వర్గాలు ఏకమవుతున్నాయి.

విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు

విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుని నియామకం విషయం ప్రస్తావించి, యీ వ్యవహారంలో ఛాన్సలర్‌కు విద్యామంత్రి సలహా ఇవ్వడానికి బదులు రాజీనామా ఇచ్చిఉండవలసిందన్నారు. ఎందుకంటే, యీవిద్యా మంత్రే, విశ్వవిద్యాలయ చట్టంపై జరిగిన చర్చలో మాట్లాడుతూ, విశ్వవిద్యాలయానికి సంబంధించి సంతపరకూ గవర్నరు ఛాన్సలర్‌గా వ్యవహరిస్తారని తెల్పిఉన్నారు.

పంచాయితీ రాజ్యాన్ని ప్రస్తావించి ఇదంతా ఒక తమాషా అన్నారు.

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ యం సుబ్బారెడ్డి ప్రసంగిస్తూ రాయలసీమలో జిల్లాకొక కళాశాలను తృతీయ ప్రణాళికలో ఏర్పాటుచేయాలన్నారు.

శిష్టావసూళ్లలో ప్రభుత్వంయొక్క అసమర్థతను విమర్శిస్తూ రు 8 కోట బకాయిలు ఉండటం దానికి నిదర్శన మన్నారు.

సభకధ్యక్షత వహించిన ఉపాధ్యక్షుడు సభ్యునికిచ్చిన కాలాన్ని పొడిగించటానికి నిరాకరించగా సభ్యుడు తన ప్రసంగాన్ని ఆపివేశారు.

శ్రీ డి వి. సుబ్బ శాస్త్రి శ్రీ వి. వి. రమణ, డి అదికేశవులు నాయుడు ప్రసంగించారు.

సివిల్ ఇంజనీరింగ్ డిప్లొమా పరీక్షా ఫలితాలు

The following are the results of candidates who have been provisionally declared successful in Government Examination for Diploma in Civil Engineering (New Rules) conducted by the State Board of Technical Education and Training, Hyderaoad-(A.P.), in April, 1961:—

FIRST CLASS: 3 4 8 9 26 27 30 37 47 52 69 73 74 79 84 85 86 92 93 94 98 99.
101 08 16 19 20 23 25 31 32 38 43 63 75 80 84.
203 22 58 62 65 7173 77 79 81 82 87 91 93 98.
302 07 08 11 13 14 33 35 36 38 44 52 62 63 64 65 66 69 72 73 74 76 77 78 82 83 94 97 98.
400 02 05 09 10 11 12 14 15 16 17 18 19 21 24 26 37 38 40 41 42 46 49 50 51 53 54 55 56 57 58 59 60 61 62 63 68 69 71 72 73 75 78 79 80 81 82 84 85 86 87 92 93.
504 05 07 12 17 18 19 20 21 29 33 34.
622 26.

SECOND CLASS: 1 7 10 11 16 17 18 19 20 22 24 25 28 31 32 39 41 42 48 49 50 51 53 54 55 56 58 60 61 71 72 76 78 80 82 83 87 89 96.
102 03 04 05 11 13 18 21 22 24 26 27 28 29 30 34 35 37 39 40 41 42 45 47 49 53 54 56 57 58 59 60 61 64 65 67 68 69 70 71 72 74 77 78 79 81 82 85 87 93 94 95.
206 08 10 11 12 13 15 18 20 21 23 24 25 27 29 31 33 34 35 36 37 38 39 41 43 44 45 47 48 49 51 52 54 56 59 60 61 66 67 68 69 72 74 75 80 83 85 88 89 92 94 99
300 01 03 04 06 09 12 15 16 17 18 19 21 22 23 24 25 26 27 28 29 30 31 32 34 39 40 41 42 43 45 46 47 48 49 50 51 53 54 55 57 58 59 60 67 70 75 80 81 85 88 89 91 92 93 95 96 99.
403 07 08 12 20 22 23 25 27 28 29 31 32 35 36 39 45 47 48 66 74 76 77 89 90 91 94 95 96 97 98.
500 01 08 09 10 11 15 16 22 23 24 26 28 30 31 32 35 37 45 46 47 58 59 63 65 69 70 71 73 82 85 89 92 93 95 98.
603 06 07 08 09 15 18 19 21 24 30 32 37 38 44 47 48 55.

The following candidates have failed in ONE or TWO subject (s) only and are allowed to re-appear in these subject (s) at the subsequent examination (s):

FAILED IN ONE SUBJECT ONLY

Building Materials and Construction: Roll Nos: 2 5 6 13 14 21 33 34 35 40 43 44 45 46 63 66 67 68 81 88 90 95 97.
100 07 10 14 15 46 48 50 52 73 76 91 92.
200 05 17 19 28 63 70 76 95.
310 68 79.
406 30 34 43 44 65 70 83.
506 14 27 39 80 81.
634 40.

Strength of Materials and Theory of Structures: Roll Nos. 183.
356 86 90.
401 67.
594.
628.

Hydraulics and Irrigation: 190 99.
404.

Highways and Railways: 216 only.

Sanitary Engineering: 577 only

Survey (Theory): 70.
297.
305 20.
452.
651.

Estimating: 36 77.
133 62.
209 46.
361.
499.
525.
641.

Civil Engineering Drawing: 549 53 62 66 72 78 91 96 97.
600 14 20 39 45 46 56.

Surveying and Plotting: 214 only.

FAILED IN TWO SUBJECTS ONLY

Building Materials and Construction and Strength of Materials and Theory of Structures. Roll Nos. 12 109 117 166 198 278 and

వ్యాపార సరళి

[కొత్తూరు సీతయ్యగుప్త]

ఫోన్ : (4255)

బుధవారం, 26-7-1961

100 కిలో గ్రాముల తూకంలో

పచ్చబియ్యం	67-00	78-00
ముతక బి॥	56.00	57.50
అక్కుళ్ళు	57-50	62-50
19 నెంబరు బి॥	58-00	60-00
గొట్టి బి.	—	—
24 నెం. బి॥	65.00	67.00
యస్.ఇ.ఇ. బి॥	63.00	65.00
కుమమ బి॥	60.00	61.00
డి. బి.	62.00	63.00
కె. 12 బి॥	61.00	62.00
తెల్ల జొన్నలు	38.00	41.00
చట్టి జొన్నలు	35.00	37.50
పచ్చ జొ॥	32.50	33.00
పసుపు	115.00	122.00
కందులు	41.00	44.00
ఎర్ర కందులు	36.00	38.00
పెసలు	50.00	58.00
మినుములు	55.00	58.00
పెసగలు	44.00	48.00
ఉలవలు	35.50	35.50
బెల్లం	28.00	38.00
మిర్చి	85.00	140.00
చింతపండు	62.00	90.00
ఉలిగడ్డ	28.50	29.75
గోధుమ	52.00	62.00
మక్క గోధుమ	60.00	61.00
కుసుమలు	55.00	58.00
నువ్వులు	125.00	158.00
ఆలాచివలుకు	83.00	90.00
,, పెద్ది	121.00	122.00
ఆముదాలు	62.00	64.00
వత్తిగింజలు	31.00	37.00
మామిడి 10 కి.గ్రా	22.50	—
పెద్ద కందిపప్పు	59.00	61.00
చిన్నకందిపప్పు	53.50	55.00
మినప పప్పు	75.00	76.00
పెసరపప్పు	72.00	75.00
పెసర పప్పు	48.00	54.00
శనిగపప్పు	52.00	52.50
లంకపప్పు	40.00	42.00
ధనియాలు	80.00	88.00
ఆలాచికాయ	80.00	—

దబ్బడ భూమయ్య నారాయణ

వెండి బంగారం వగలదర్జాలు

సిద్దింబర్ బజార్

(ఫోన్ : 5260)

తేజాప ఇంగారం	140-50
కిసాన్ మార్కు బిళ్ళ	140-75
వెండి వంద తులాలకు	232-50
,, తు 1 కి	2-86
నవరత్న	93 50

బొంబాయి మార్కెట్టు

బొంబాయి, జులై 25

ఒలియస్ :		
వెండి రేటు		201.85
వాయిదా		201-10
బంగారం రేటు		120.20
వాయిదా		119.80
సవరన్		94 00
(వత్తి రేటు (క్వింటల్ ధర)		
బెంగాల్ దేశీ రు.	229.00	268.00
ధోలేరా	218-00	219.00
జరిలా	229-00	256.90
విజయాబ్రోచ్	259-00	293-00
విదేశీ		
కార్నాక్	1625 00	2100.00
మాడాస్	1375 00	1850-00
నూనెగింజలు (వాయిదా)		
ఆముదాలు (పె)		170.00
(మా)		170.62
అవిశె (పె)		40 19
(వత్తి గింజలు (పె)		95 50
నూనె గింజలు (రేటు)		
వేరుపెసర పెద్ది		51.50
,, (నిజాం)		53 50
కోరమాండల్		54 50
అవిశె (పెద్ది)		39 62
(చిన్నది)		37-75
ఆముదాలు (మద్రాసు)		34 25
(పెద్ది)		53 25
వేరుశనగ నూనె (రేటు)		22-05
అవిసెనూనె (రేటు)		17.95
ఆముదం మొదటి పట్టు		15 75
రెండవ రకం		15.35
కొబ్బరి నూనె		24 50
కర్పూరం (రేటు)		22 00
లవంగాలు (,,)		380.05
మిరియాలు (,,)		223 00
పొడపసం (,,)		2550.00
రాగి (తుక్కు)		220.00
సీసం		75.00
తుత్తునాగం		158.00
తగరం		166-50
150 డి ఇటలీ		18-76
120 డి ,,		18-52
150 డి జపాను		19-28
120 డి జపాన్		20-66

బుద్వేలులో యువజన సమితి సమావేశం

బుద్వేల్, జులై 26

సానిక భారత సేవక్ సమాజ్ కార్యాలయంలో స్థానికులపై యువజన సమితిసమావేశంజరిగింది. శివరాంపల్లి గ్రామ సేవాకేంద్ర విద్యార్థులు శ్రీ జి. నారాయణ ఈ సమావేశానికి అధ్యక్షం వహించారు. శ్రీ తులసీరాం. శ్రీ బాలిరెడ్డి. శ్రీ నరసింగరావు. శ్రీ వెంకట్రామిరెడ్డి. శ్రీ జి. మునిస్వామి పాల్గొన్నారు.

రాష్ట్రపతి సంపూర్ణ ఆరోగ్యానికై దేశవ్యాప్తంగా ప్రార్థనలు

హైదరాబాదు, జులై 26

రాష్ట్రపతి డాకర్ రాజేంద్రప్రసాద్ త్వరలో సంపూర్ణారోగ్యాన్ని పొంది పదవీ బాధ్యతలను తిరిగి చేపట్టాలని కాంక్షిస్తూ జంటనగరాలలోని వివిధ సంస్థలవారు ఈ ఉదయం ప్రార్థనలు జరిపారు.

ఆంధ్రప్రదేశ్ శాసనసభా సమావేశాలలో ఈ ఉదయం రెండు నిమిషాల పాటు సభ్యులందరూ నిలబడి మౌన ప్రార్థనలు జరిపారు అంతకు ముందు సభాపతి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు మాటాడుతూ, రాష్ట్రపతి ఆరోగ్య వార్త దేశాన్ని కలవరపరచిందని, ఇప్పుడు ఆ ప్రమాదం పై దొలగినట్లే అనీ, అంటూ, "రాష్ట్రపతికి సంపూర్ణారోగ్యంతో అయన తన కార్యకలాపాలలో యథాపూర్వం పాలొనే వ్యవస్థ కలిగించవలసిందిగా అలౌకిక శక్తి సంపన్నుడైన భగవానుని ప్రార్థిస్తున్నాము అన్నారు.

రాజభవనం నిబ్బంది. దర్బారు హాలులో ప్రార్థనలు జరిపారు.

న్యూఢిల్లీలో

రాష్ట్రపతి చికిత్సపొందుతున్న వైద్యాలయంలో ఈ ఉదయం 7.30 లకు ఢిల్లీ అర్చిబిషప్ జోసెఫ్ ఆధ్వర్యాన ఆసుపత్రి సిబ్బంది అందరూ ప్రార్థనలు జరిపారు.

రాష్ట్రపతి భవనంలో

రాష్ట్రపతి సత్వరమే ఆరోగ్యవంతులు కావాలని ఈరోజు ఉదయం ప్రార్థనలు జరిగాయి. భవనం సిబ్బందితో మొత్తం 600 మంది దర్బార్ హాల్లో వున్న బుద్ధ విగ్రహం ముందు నిలువబడి 20 నిముషాలపేపు ప్రార్థనలు చేశారు.

రాష్ట్రపతి సతీమణి రాజవంశీ దేవి. పుత్రగణంతో సహా ఈ ప్రార్థనల్లో పాల్గొన్నారు.

రాష్ట్రపతి భవనంలోని ప్రధాన పాచకుడు శ్రీ బాబూలా అధ్యక్షతన ఈ ప్రార్థనలు జరిగాయి. ఇతడు బౌద్ధమతస్థుడు అనంతరం పరిచారకులలో ఒకడైన శ్రీ హమీదులా కొరాన్‌లో కొన్ని గీతాలను పఠించారు. కొంతమంది దక్షిణాది పండితులు వేదఋక్కులను పఠించారు.

పాట్నాలో

పదాకత అశ్రమంలోని మామిడి తోపులో 600 మంది కాంగ్రెసు కార్యకర్తలు ప్రార్థనలు జరిపారు.

సమారు 45 నిముషాలు పాటు గాంధీ ప్రార్థన గీతాలు ఆలపించారు. వీరిలో ముఖ్యమంత్రి శ్రీ యూ. శ్రీ అన్వారీ, నయ్యద్ మహమ్మద్‌లు ఉన్నారు.

మధురలో

నగరంలోని అన్ని మత సంస్థలలోనూ, ప్రార్థనలు జరిపారు. నగర కాంగ్రెస్ భవనంలో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి.

కోయంబత్తూరులో

పట్టీశ్వరాలయంలో ప్రజలందరూ సమావేశమై డాకర్ ప్రసాద్‌కు సంపూర్ణారోగ్యం ప్రసాదించవలసిందిగా పరమేశ్వరుని ప్రార్థించారు.

రాష్ట్రపతికి ఏ ప్రమాదమూ సంభవించకుండా ఉండడానికి ఆలయ ప్రధాన అర్చకుడు, రక్షా బంధనం పంపినటు తెలుస్తున్నది.

మురుగన్ ఆలయంలో కూడా ప్రార్థనలు జరిగాయి.

క్రిస్టియన్‌లు, ముస్లిములూ ప్రత్యేకంగా ప్రార్థించారు.

రాష్ట్రపతి ఆరోగ్యం

ఆహారం తీసుకోవచ్చునని వైద్యుల ప్రకటన

న్యూఢిల్లీ, జులై 26

రాష్ట్రపతి ఆరోగ్యాన్ని వివరిస్తూ ఈ ఉదయం 8-30 లకు వెలువడిన ప్రకటనలో ఇలా ఉంది.

రాష్ట్రపతి నేడు పరి అన్నమూ, కూరగాయల రసమూ తీసుకోవచ్చు. కొదిపాటి మధ్యస్థ మిశ్రాహారం కూడా ఇవ్వవచ్చు.

ఈ ఉదయం జరిపిన పరీక్షలలో రక్తం పరిశుభ్రంగానే వుంది. శరీరంలో వేడి, వాడి చలనం ఆరోగ్యస్థితినే సూచిస్తున్నాయి.

నిన్నరాత్రి వెయ్యి పి. పి. ల రక్తం ఎక్కించారు. దానికి రాష్ట్రపతి తట్టుకో గలిగారు,

పత్రికల వార్తల ఖండన

నర్సింగు హెూం నుంచి రెండు మూడు రోజులకు రాష్ట్రపతి విడుదల, రెండుమాసాలపాటు విశ్రాంతి తీసుకుంటారని కొన్ని పత్రికలలో పడినవార్త నిరాధారమని, రాష్ట్రపతి సైనిక కార్యదర్శి వివరించారు,

ఈ విషయమై డాక్టరు ఏమీ తెలుపలేదనికూడా ఆ కార్యదర్శి విలేకరులతో అన్నారు, ఈ సందర్భంలో రాష్ట్రపతి కార్యదర్శి శ్రీ ఎ. వి. పాయ్ అక్కడే వున్నారు,

సముద్రంలో పెనుగాలి

8 మంది పడవ ప్రయాణీకులు గల్లంతు

మంగళూరు, జులై 26

వేతవతి, గుర్పురా నదీ సాగర సంగమ ప్రాంతంలో రేగి అలలకూ, పిచే పెనుగాలికి భయపడి తీరానికి మైలుదూరంలో ఉన్న పడవలోని 18 మంది ప్రయాణీకులూ, ముగ్గురు కళాసులు సముద్రంలో మునిగిపోయినటు తెలుస్తున్నది.

వీరిలో తొమ్మిదిమంది మరణించినటు అధికార ప్రకటన మిగిలిన వారిని రక్షించ వలసిందిగా ఆప్రాంతంలోని నౌకలకు సందేశాలు పంపారు.

సానిక పోలీసు డెప్యూటి మూన రిండెంటు తమ బృందంతో ప్రమాద ప్రాంతం చుట్టూ గాలింపు సాగిస్తున్నారు.

ప్రపంచ మత ప్రతినిధుల మహాసభ

ఆయుధ విసర్జనపై చర్చ జరుపుతారట

టోక్యో, జులై 26

అణ్వస్త్ర నిషేధం. ఆయుధ విసర్జనలపై చర్చించేందుకు 22 దేశాలకు చెందిన ప్రతినిధులు ప్రపంచ మత సంబంధ శాంతి మహాసభల సందర్భంగా పశ్చిమ జపాన్‌లో కాయితో వద్ద నిన్న సమావేశమైనారు ఈ సమావేశం 4 రోజులపాటు జరుగుతుంది. జపాన్‌లో జరిగిన యిలాంటి సమావేశాల్లో యిది రెండవది.

ఈ సమావేశంలో భారత దేశం, పాకిస్తాన్, సింహళం, బర్మా, కమ్యూనిస్టు చైనా, ఉత్తర, దక్షిణ కొరియాలు, బ్రిటన్, ఆస్ట్రేలియా, పశ్చిమ జర్మనీ, అమెరికా, ఇండోనేషియా, జపాన్ ప్రతినిధులు పాల్గొంటున్నారు.

ఉర్దూలో టాగూర్ జీవితకథ

జకీర్ హుస్సేన్‌కు బహుమతి

హైదరాబాదు, జులై 25

ఉర్దూలో టాగూర్ జీవితకథను రచించిన జకీర్ హుస్సేన్‌కు (ఢిల్లీ) ఆంధ్రప్రదేశ్ టాగూరు శతవర్ష జయంతి సంస్థవారు రెండు వెయ్యి నూటపదారు (రు. 2,282 లు) బహుమతిగా యిచ్చారు. వీరు నిర్వహించిన పోటీకి తొమ్మిదిమంది రచనలు వచ్చాయి.

బోర్గిబాతో హామర్‌షెల్డ్ చర్చలు

ట్యూనిస్ జులై 25

సమితి కార్యదర్శిని ట్యూనీషియా అధ్యక్షుడు నేడు రెండవసారి కలుసుకొని బిజెరా పరిణతిని చర్చించారు ఫ్రెంచి సైన్యాలు జులై 19 నాటి స్థావరాలకు వెనుదిరుగ లేదని వారు తెల్పారు. ఈ పరిణతిని ఎదుర్కొడానికి ట్యూనీషియా గూడా సిద్ధంగానే ఉన్నదని వారు హెచ్చరించారు.

బిజెర్తా పరిణామాల దృష్ట్యా జాతీయ స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాలన్నీ నిలిపివేశారు.

ఫ్రాన్సు, ట్యునీషియాల మధ్య యుద్ధ విరమణ సంప్రదింపులు ఎక్కడ జరగాలో తెలుపక యింత వరకు చర్చలు ప్రారంభం కాలేదు

ఆల్జీరియా సమస్య :

శాంతి సంభాషణలు ప్రారంభించే విషయమై అంగీకారం

ఎవియన్, జులై 26

ఎవియన్ శాంతి సంభాషణలకు దారిచూపే విధానాలపై ఫ్రెంచి, ఆల్జీరియా ప్రతినిధులు నిన్ననే ఒక ఒప్పందానికి వచ్చినట్లు తెలిసింది.

ఈ ఒప్పందం శాంతి సంభాషణలకు ప్రారంభ బిందువని ఫ్రెంచి ప్రతినిధి అన్నారు, ప్రతినిధుల సమావేశానికి ముందు పరిస్థితులంతా అశాజనకంగా లేకపోయినా సమావేశం సంతృప్తికరంగా ముగిసినట్లు పై ప్రకటనవల తెలుస్తోంది.

కమ్యూనిజానికి సిక్కుల వ్యతిరేకత

మాస్టర్ తారాసింగ్ ప్రకటన

అమృతసర్, జులై 26

సిక్కులు మౌలికంగా కమ్యూనిస్టు వ్యతిరేకులని మాస్టర్ తారాసింగ్ నేడిక్కడ ప్రకటించారు.

వ్యవస్థాపనలో జరిగిన పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో ప్రసంగిస్తూ, కేవలం సిక్కు రాష్ట్రాన్ని కాదు కోరటం లేదనీ, అసలు అలాంటి అభిప్రాయానికి తాను వ్యతిరేకినని వారన్నారు. హిందువులతో తగత్రంపులు జేసుకోవాలని సిక్కులు అనుకోవటం లేదంటూ ప్రతిహిందువు సిక్కు యేననీ, ప్రతిసిక్కూ హిందువేననీ అనేంతగా రెండుమతాలు పెనవేసుకున్నాయన్నారు.

దేశ విభజనకుపూర్వం, కాంగ్రెసు నాయకుల ప్రోద్బలంతోనే బ్రిటిష్ మంత్రివర్గ ప్రతినిధుల (క్రిప్సు రాయబారం) మొదట సిక్కు రాష్ట్ర ప్రతిపాదనను తాను తొలిసారిగా మాటాడినానని, ఆ విధంగా పంజాబ్ అంతా ఇండియాలో అంతర్భాగంగా ఉండేటు తాము చూడగోరామని శ్రీ తారాసింగ్ అన్నారు.

షిమోగాలో వరదల వల్ల 40 లక్షల నష్టం

షిమోగా, జులై 26

అధిక వర్షాలు, వరదల కారణంగా షిమోగా జిల్లాలో సుమారు రు. 40 లక్షల నష్టం సంభవించి ఉంటుందనీ, శుభద్రతీ, తుంగ వరదలవల్ల 12 వేల ఎకరాలలోని పైరు నాశనమయిందనీ, నాగర్, తీరహాలి తాలూకాలలో వేలకొలది అర్కనట్ వెటు కూలి పోయాయనీ ఈ హెచ్చరికను సందర్శించిన మైసూరు ఆటవీ శాఖామంత్రి శ్రీ హెచ్. ఎస్. రుద్రప్ప వెలడించారు

కావేరీ నీటిమట్టం

కోయంబత్తూర్, జులై 26

కావేరీ పట్టణం వెంట కావేరీ నీటిమట్టం గత రాత్రికంటే ఒక అడుగు తగ్గి పోయింది అంటే నేటి నీటిమట్టం 14 అడుగులు మాత్రమే

Printed by K. R Pattabhiram B.A. at the "Deccan Chronicle Press 36 Sarojini Devi Road Secunderabad and published by K R Nanda gopal. L.M.E.E. for the Proprietors "Andhra Bhoomi" Editor: P Nageshwara Rao.

అదనపు దళాలకై సమితి అభ్యర్థన

ఢిల్లీలో అధికార వర్గాల వెల్లడి

న్యూఢిల్లీ, జులై 26

కాంగో నుండి ట్యూనీషియా ఉపసంహరించుకుంటున్న దళాల స్థానాన్ని భర్తీచేసేందుకై అదనపు సైనిక పటాలాలను పంపవలసిందిగా, ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి భారత ప్రభుత్వాన్ని కోరినటు నేడిక్కడ తెలిసినది.

గత రాత్రి ఈ విజ్ఞాపనను భారత ప్రభుత్వం అందుకున్నది. దీనిపై ఆలోచన సాగుతున్నటు తెలుస్తోంది

కాంగోలో మొత్తం 5700 మంది భారత సైనికులున్నారు వున్నది అందులో 2800 మంది యుద్ధపటాలాలూ, మిగిలినవారు అనుబంధ సైనిక దళాలూ సంబంధించినవారు.

బిజెర్తా వివయకంగా ఫ్రాన్స్‌తో తమ కేర్పడిన యిబ్బందుల కారణంగా ట్యూనీషియా కాంగో నుండి సైనిక దళాలను ఉపసంహరించుకుంటున్నదని విషయం మా పాఠకులకు విదితమే.

కేంద్ర మంత్రులతో బీహారు తిరుగుబాటు కాంగ్రెసువాదుల చర్చలు

న్యూఢిల్లీ, జులై 26

బీహారు కాంగ్రెస్ తిరుగుబాటు నేత్ర ప్రతినిధి శ్రీ సీతారామ కేసరి తమ రాష్ట్రంలో నెలకొలాలనుగురించి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రితోనూ, కృష్ణ మీనన్‌తోనూ సంప్రదింపులు జరిపినట్లు తెలుస్తున్నది.

తపాలాశాఖ వల్ల ఆర్. టి. సి. కి సంభవించిన నష్టం

అధికారులపై చర్య గైకొనాలని యోచన

హైదరాబాద్, జులై 26

టపా చేరవేయటానికి తంతి తపాలాశాఖతో కుదుర్చుకొన్న ఒప్పందం కారణంగా రోడ్డురవాణా సంస్థకు వచ్చిన నష్టానికి బాధ్యులైన అధికారులపై చర్య గైకొనాలని రవాణాసంస్థ యోచిస్తున్నది.

రోడ్డురవాణా సంస్థ బస్సులలో తపాలా పెట్టెలు సంచరించడానికి పోస్టలు శాఖతో చేసుకొన్న ఒప్పందపత్రం తయారు చేయించిన 200 తపాలా పెట్టెలకు రు 2250 లు ఖర్చు అయినదని 1953 నుండి వీటివరకూ ఆ శాఖకు జమ కాకపోగా పెట్టెల తయారీకి సుమారు రు. 5000 అయిందట. అది అలాఉండగా ఇంతవరకూ ఆ పెట్టెలు వాడనందున వాటికి రావలసిన అద్దె రు 8.444 లు రవాణాసంస్థకు నష్టమైందని అధికారి నివేదిక తెలిపింది.

తపాలా పెట్టెలకు వేరే సొమ్ము ఇవ్వడానికి ప్రభుత్వం నిరాకరించినందున బస్సుబాడి నిర్మాణంలోనే ఈ పెట్టెలుకూడా అమర్చి ఏర్పాటు చేశారు. ఈ విధంగా 440 బస్సులు తయారయాయని ఆ నివేదిక ప్రకటించినది.

నేపా ఉత్పత్తిని పెంచే ప్రయత్నాల వైఫల్యం

భోపాల్, జులై 26

నేపా పత్రికల కాగితం మిలు ఉత్పాదక శక్తిని రెట్టింపు (అంటే రెండు వందల టన్నులు) చేసితీరాలి ప్రయత్నం విఫలమైనట్టు తెలుస్తున్నది.

గుజరాత్ కాంగ్రెస్ విభేదాలు

మొరార్జితో రాష్ట్రమంత్రుల చర్చలు

న్యూఢిల్లీ, జులై 26.

దళవర్తా సంతర పదవి విరమణ నియమం అనుసరించి నియమంలో గుజరాత్ కాంగ్రెసులో ఉత్పన్నమైన కలతలు నివారించేందుకు, శ్రీ మొరార్జీ దేశాయ్, శ్రీ యు. ఎన్. ఢేబర్, శ్రీ రవిశంకర్ మహారాజ్ అనే గుజరాత్ మంత్రులతో గత రాత్రి బాలా ప్రొద్దుపోయే వరకు చర్చలు సాగించారు.

శ్రీ మొరార్జి పత్రికగదిలో ఈ సంభాషణలు కొద్దిసేపు జరుగుతూ వుండగానే, గుజరాత్ ముఖ్యమంత్రి జీవరాజ్ మెహతా అయిదుకి వచ్చి, తమ విభేదాలు యధా తంగానే వున్నటు పత్రికా విలేఖరులకు తెలియ జేశారు. డా. మెహతా శ్రీ మొరార్జి గృహంలోనే విడిది చేస్తున్నా ఈ సంభాషణల్లో పాల్గొనటం లేదు.

తాము దళవర్తా సంతర పదవి విరమణ నియమంపై శ్రీ మొరార్జితో చర్చించేందుకే ఢిల్లీ వచ్చినట్లు కొన్ని పత్రికలు ప్రకటించిన వార్తలను ఖండిస్తూ మెహతా అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ సమావేశంలోనూ, కి. శే. బరోడా మహారాజా పట్టోత్సవ ధర్మకర్తృత్వ సంఘ సమావేశంలోనూ పాల్గొనటానికి మాత్రమే తాము నగరానికి వచ్చినట్లు ప్రకటించారు.

శ్రీ దేశాయ్‌తో సంభాషణల అనంతరం గుజరాత్ మంత్రులు శ్రీ ఢేబర్‌ను కలుసుకున్నారు. వీరు ఈ రోజు సాయంత్రం బొంబాయికి తిరిగి వెళ్ళుతారు.

భూతలింగంకు కొత్తపదవి

న్యూఢిల్లీ, జులై 26

ఈ వేళ శ్రీ ఎస్ భూతలింగం కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖకు చెందిన ఖర్చుల శాఖ కార్యదర్శి పదవిలో చేరారు.

ఆయన పూర్వం ఉక్కు, గనులు, ఇంధనముల మంత్రిత్వ శాఖలోని ఉక్కుశాఖకార్యదర్శిగా ఉండేవారు

అమెరికా, కెనడానుంచి న్యూస్‌ప్రింట్ దిగుమతులు

నిబంధనల సడలింపు

న్యూఢిల్లీ, జులై 25

న్యూస్‌ప్రింటు లైసెన్సులు ఉన్న పత్రికల వారు, తమ లైసెన్సు కోటా మొత్తంలో సగం న్యూస్ ప్రింటును అమెరికా, కెనడాల నుంచి దిగుమతి చేసుకోడానికి అనుమతిస్తూ దిగుమతుల కంట్రోలర్ ఉత్తర్వు చేశారు

ప్రణాళికా ప్రచార కార్యక్రమం

క్షేత్ర ప్రచారశాఖోద్యోగుల శిబిరం

న్యూఢిల్లీ, జులై 26

క్షేత్ర ప్రచార శాఖోద్యోగులకు తగు ప్రచార సాహిత్యాన్ని అందజేసి తృతీయ పంచవర్ష ప్రణాళికాకాలంలో ప్రచార కార్యక్రమాలను తీవ్రతరంగా అమలుజరపాలని యిక్కడ నిర్వహించబడుతున్న ప్రాంతీయ ప్రచార శాఖోద్యోగుల ద్వితీయ శిక్షణా శిబిరంలో ప్రసంగిస్తూ, కేంద్ర సమాచార, రేడియో మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ నవాబ్‌సింగ్ ఉద్బోధించారు.

ఆ సాహిత్యాన్ని చదివి, విషయాలను పూర్తిగా ఆకలింపుచేసుకుని ప్రణాళికల ధ్యేయాన్ని, కార్యక్రమాలనూ, లక్ష్యాలను, సాధించివిషయాలనూ ప్రజలకు వారు తెలియజెప్పాలని ఆయన అన్నారు.

ఏ సమస్యలను ప్రణాళిక ఏ విధంగా పరిష్కరించనున్నదో ప్రచారశాఖోద్యోగులు అర్థం చేసుకోవాలని ఆయన సలహాయిచ్చారు.

కేంద్ర క్షేత్ర ప్రచార సంస్థ, రాష్ట్రప్రభుత్వాల ప్రచార సంస్థల కార్యక్రమాలమధ్య యితోధిక సమన్వయం వుండాలని ఆయనచెప్పారు.

దేశ ఐచ్ఛికతనూ, భావ సమైక్యతనూ సాధించే బాధ్యత మరూ క్షేత్ర ప్రచారసంస్థకుఅప్పగించాలని ప్రభుత్వం యీమధ్యనే నిర్ణయించిందనీ, ఉద్యోగులు ఆ బాధ్యతను సమర్థంగా నిర్వర్తించాలనీ శ్రీ నవాబ్ సింగ్ ఉద్ఘాటించారు.

అంతకుముందు, క్షేత్ర ప్రచార శాఖ డైరెక్టరు శ్రీ ఆర్. కె. చటర్జీ యీ కొత్త బాధ్యతనుగురించి తన ప్రసంగంలో వివరించారు.

సైన్యంలో అధికారుల కొరత

న్యూఢిల్లీ, జులై 26

భారత సేనాధిపతి జనరలు పి. యస్. థాపర్, ఈ ఉదయం ఇక్కడ జరిగిన సేవానుల సమావేశంలో ప్రారంభోపన్యాసం చేస్తూ సైనిక దళం నిర్వహణకు సంబంధించిన అన్ని అంశాలను సమీక్షించారు. సైన్యంలో అధికార కొరత వున్నదనీ, ఆ కొరతను తీర్చడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నారనీ, ముఖ్యంగా ఇంజినీరింగు ఉద్యోగుల కొరత ఎక్కువగావున్నదనీ చెప్పారు. ప్రాంతీయ సైన్యంయొక్క పోరాట శక్తి, నిర్వహణ సామర్థ్యం పెంపొందాలన్నారు. లోక్‌సహాయక సేవ పునర్వ్యవస్థీకరించబడుతున్నదనీ, శిక్షణ విధానాలు మెరుగుపరచబడుతున్నాయనీ కూడా ఆయన చెప్పారు. ఈ సమావేశం 5 రోజులు జరుగుతుంది.

రక్షణ కార్యదర్శి శ్రీ ఎ. పల్లా శ్రీ, అదనపు ఆర్థిక సలహాదారు శ్రీ. యం. కె వారియార్, సైనిక ఉపప్రధాని లెఫ్టినెంటు జనరలు యం. యస్. పడారియా, ముగ్గురు సేనానులూ ఈ సమావేశానికి హాజరైనారు

యుద్ధానికి పశ్చిమ రాజ్యాలు సిద్ధమే

అపోహలు పెంచుకోరాదని రష్యాకు కెన్నెడీ హెచ్చరిక

వాషింగ్టన్, జులై 25

పశ్చిమ రాజ్యాలవారు మరీ స్వార్థపరులని, మరీ మెత్తనివారని. పరస్పరం తీవ్ర అభిప్రాయ బేధాలు కలిగి ఉన్నారని, అందు వల్ల దురాక్రమణను ఎదుర్కొన జాలరని అనుకోరాదని అమెరికా అధ్యక్షుడు కెన్నెడీ నేడు రష్యాకు హెచ్చరిక చేశారు.

బర్లిన్ సమస్యపై జాతిని ఉద్దేశించి రేడియోలో ప్రసంగిస్తూ కెన్నెడీ నౌకా, వైమానిక దళాలతో సహా సైన్యాన్ని వృద్ధిపరచటానికి తాము తలపెట్టిన పథకాలను వివరించారు. అమెరికా సైనిక బలగాన్ని ఎనిమిదవ వంతు హెచ్చిస్తారట.

రేపు కాంగ్రెస్‌ను(పార్లమెంటును) రక్షణ వ్యయం నిమిత్తం వర్తమాన ఆరక సంవత్సరంలో 82,470 లక్షల డాలర్లు అదనంగా మంజూరు చేయాలని కోరదలచామని ఆయన అన్నారు. ఈ మొత్తంలో సుమారు సగం అణ్వస్త్రేతర సామగ్రి పరికరాలు కొనడానికి వినియోగబడుతుందని అన్నారు.

నిర్ణీత కాలం పూర్తయి పనిలో నుండి తీసివేయబడనున్న నౌకలను, విమానాలను తిరిగి పనిలోకితిప్పుతూ ఉత్తరవులు జారీచేయగలమని కూడా ఆయన వెల్లడించారు.

భాక్రానంగల్ ప్రాజెక్టుపై ఖర్చు

రాజస్థాన్ ప్రభుత్వానికి కేంద్ర సహాయం

న్యూఢిల్లీ, జులై 25

1961-62 వ సంవత్సరంలో భాక్రా నంగల్ ప్రాజెక్టుపై ఖర్చు భరించేందుకుగాను భారత ప్రభుత్వం రాజస్థాన్ ప్రభుత్వానికి 3,00,000 రూపాయల అప్పు మంజూరు చేసింది.

ఈ ప్రాజెక్టు నిమిత్తమై రాజస్థాన్ ప్రభుత్వానికి ప్రస్తుత సంవత్సరపు అప్పు కలుపుకొని ఇప్పటివరకు మొత్తం 9 15 29,001 రూపాయల అప్పు మంజూరు చేయబడింది.

ఆకాశవాణి

శుక్రవారం

28-7-1961

హైదరాబాద్-ఎ

405 4 మీ (740 కిలోసై)

ఉ॥ 6.30 సుప్రభాత్, 6.35 భక్తి రంజని (దేవీస్తుతి కీర్తనలు), 6.55 కార్యక్రమ వివరణ, 7.00 తెలుగులో వార్తలు, 7.15 కె. రాజలక్ష్మి, 7.40 గాంధీకథ, 8.00 ఆంగ్లమున వార్తలు, 8.15 హిందీలో వార్తలు. 8.30 హిందూస్థానీ సంగీత శిక్షణ, 8.45 వ్యాపార సమాప్తి.

మ॥ 11.40 మాధ్యమిక పాఠశాలలకు, 12-10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ), 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడ నుండి రిలే). 1.00 శ్రీ సంసార్ (హిందీ) 1.30 విఠల్‌రావ్ యెల్లప్పాజాదవ్, 1.50 తెలుగులో వార్తలు, 2.00 విఠల్‌రావ్ యెల్లప్పాజాదవ్, 2-10 ఉర్దూలో వార్తలు, 2.20 హైదరాబాద్ బి.పలి. 2.30 వాతావరణ సూచన, వ్యాపార సమాప్తి

సా॥ 6.00 సానిక వ్యాకటనలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.15 ఉర్దూ సంచిక, 7.00 తెలుగులో వార్తలు, 7.15 గాంధీ కథ (ఉర్దూ), 7.30 కర్ణాటక సంగీత కచేరీ (మద్రాస్ నుండి రిలే) 9.00 ఆంగ్లమునవార్తలు. 9.15 ఉర్దూలో వార్తలు. 9.30 త్యాగం నాటిక) 9 45 సుగమ సంగీత్ 10.00 విఠల్‌రావ్ యెల్లప్పాజాదవ్, 10.10 అంబాదాస్ అపే 10.30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి

హైదరాబాద్-బి

ఉ॥ వ్యాపారము 1

49.02 మీ (6120 కి లోసై)

6.30 హైదరాబాద్ ఎ పలి, 8 45 ప్రసార సమాప్తి.

మ॥ ప్రసారము 2

42 02 మీ (7140 కిలోసై)

11.40 హైదరాబాద్ ఎ పలి 12-10 నీలం నిలయ విద్యాసంస్థ 12-30 హైదరాబాద్ ఎ పలి. 1.00 కె రాజలక్ష్మి. 1.30 హైదరాబాద్ ఎ పలి, 2.00 కర్ణాటక సంగీత కచేరి, 2.30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి

పా॥ ప్రసారము 3

60 12 మీ (4990 కిలోసై)

6.00 హైదరాబాద్ ఎ పలి, 6.15 గ్రామస్థుల కార్యక్రమము, 7.00 తెలుగులో వార్తలు, 7.15 గ్రామస్థుల కార్యక్రమము, 7.30 హైదరాబాద్ ఎ పలి, 9.15 భక్తిమకరంద్, 9.30 హైదరాబాద్ ఎ పలి, 10.30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి

విజయవాడ

337 1 మీ (840 కిలోసై)

వ్యాపారము 1

ఉ॥ 6.30 సుప్రభాతం 6 35 భక్తి రంజని (హైదరాబాద్‌నుండి రిలే) 6.55 ప్రసార విశేషాలు 7.00 తెలుగులో వార్తలు 7.15 హైదరాబాద్ పలి 7.40 గాంధీకథ (హైదరాబాద్ నుండి రిలే) 8.00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8.30 వ్యాపార సమాప్తి.

వ్యాపారము 2

మ॥ 11.30 లలిత సంగీతం 11.40 మాధ్యమిక పాఠశాలలకు 12-10 వయలిన్ యుగళం : 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 పట్నాల వళ్ళారావు : కారినెట్ 1.30 పంచవర్ష ప్రణాళికా గీతాలు 1.50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన, వ్యాపార సమాప్తి.

వ్యాపారము 3

సా॥ సానిక వ్యాకటనలు 6 05 ప్రాంతీయవార్తలు 6.15 గ్రామస్థుల కార్యక్రమము 7.00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7.30 కర్ణాటక సంగీత కచేరీ (మద్రాసుండి రిలే) 9 00 ఆంగ్లమున వార్తలు 9 15 త్యాగరాజకృతి సమామ్నాయం. 9.30 నా